విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్
చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 290 గురువారం 28 నవంబర్ 2024 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 290 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 28 THUSDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00

# ప్రధానితో సమావేశంపై పవన్ కళ్యాణ్ స్పందన



**అమరావతి,:** దేశవ్యాప్తంగా అందరి చూపూ ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ వైపే అన్నట్టుగా ఉంది. మహారాష్ట్రలో విజయం తరువాత బీజేపీ కొత్త వ్యూహాలకు పదును పెట్టే సమయాన ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఢిల్లీలో అడుగుపెట్టడం సరికొత్త ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈక్రమంలోనే ఎన్డీఏ లో భాగస్వామిగా ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో ప్రత్యేకంగా సమావేశమై సుమారు అర్థ గంటకు పైగానే చర్చించారు. ఎన్డీఏ భవిష్యత్ రాజకీయ వ్యూహాల్లో పవన్ పాత్ర కీలకం కానుందనే అంచనాలతో ఈ భేటీ ఆసక్తిని పెంచుతోంది. రాష్ట్ర ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ పర్యటించిన పవన్ కళ్యాణ్ కృషిని విశ్లేషకులు, మేధావులు మెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంలో గత పాలకుల ఐదేళ్ల పాలనలో అప్పటి సీఎం ఢిల్లీ వెళ్ళిన ప్రతీసారీ రాష్ట్ర ప్రయోజనాలను పక్కనబెట్టి... వ్యక్తిగత ప్రయోజనాలకే సమయాన్ని కేటాయించినట్లు గుర్తు చేసుకోవడం గమనార్హం.

**భుజం తట్టి ప్రశంసించిన మోదీ:** మరోవైపు మోదీ ఏపీ అభివృద్ధి ముఖచిత్రం మార్చేందుకు పవన్ కళ్యాణ్ చొరవను అభినందిస్తూ భుజం తట్టారు. మహారాష్ట్రలో ఎన్డీఏ మహాయుతి గెలుపు 'పవన్' ప్రభంజనంతోనే సాధ్యమైందని.. సూపర్ ఆంధీ ప్రభావాన్ని మరోమారు దేశం మొత్తం చూసిందన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం అన్నిరకాలుగా అండగా ఉంటుందని మోదీ స్వయంగా పవన్ కి హామినివ్వడం గమనార్హం.

**సంతృప్తికరంగా రెండ్రోజుల ఢిల్లీ టూర్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటన బిజీగా చాలా అర్థవంతంగా జరిగింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో పవన్ సమావేశమయ్యారు. ఏపీకి సంబంధించిన అంశాల పైన చర్చలు చేశారు. పర్యాటకం, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులకు పలు విజ్ఞాపనలు అందజేశారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేతగా పవన్ కు కేంద్రం మంత్రుల నుంచి సానుకూల స్పందన కనిపించింది. పవన్ అభ్యర్థనలపైన కేంద్ర మంత్రులు పలు అంశాలపై వెంటనే స్పందించి ఆమోదం తెలిపారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధికి చేయూత నివ్వాలని, జలజీవన్ మిషన్ గడువు పొడిగించాలని, ఏపీలో పర్యాటకాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తోనూ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తొలిరోజు పర్యటనలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ దృష్టికి పవన్ కళ్యాణ్ ఏడు అంశాలను తీసుకెళ్లారు. కేంద్ర పర్యాటక శాఖ 'స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ క్యాపిటల్ ఇన్వెస్టిమెంట్ ప్యాకేజీ కింద రాష్ట్రం ప్రతిపాదించిన గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్ లకు 250 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. అరకు, లంబసింగిలో ఎకో టూరిజం, ఎడ్వెంచర్ కేటగిరీలోకి వచ్చే పర్యాటక ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలన్నారు.గోదావరి బ్యాక్ వాటర్‌లో హౌస్‌బోట్లు, నది తీరంలో చక్కటి వసతి ఏర్పాట్లతో కోనసీమ అభివృద్ధికి చేయూత నివ్వాలన్నారు.

# మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి

## ఎంపీ సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు!



న్యూఢిల్లీ :మహారాష్ట్రలో తదుపరి ముఖ్యమంత్రిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలో శివసేన (యూటీబీ) నేత, ఎంపీ సంజయ్‌రౌత్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసి నప్పటికీ మహాయుతి కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటులో విఫమైందంటూ మండిపడ్డారు. ఇప్పటి వరకూ సీఎం ఎవరు అనేది నిర్ణయించలేకపోయింది. వెంటనే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి భారీ మెజారిటీ సాధించింది. మంగళవారం (నవంబర్ 26)తో అసెంబ్లీ గడువు ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. ఇప్పటి వరకూ సీఎం ఎవరో కూడా నిర్ణయం తీసుకోలేదు. అలాంటప్పుడు ప్రభుత్వం ఏర్పాటు ఎలా సాధ్యమవుతుంది. శాసనసభ పదవీకాలం ఈ నెల 26తో ముగిసింది కనుక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి" అని సంజయ్‌రౌత్ అన్నారు. ఇదిలాఉంటే.. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి బంపర్ మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఈ కూటమి 230 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వ ఏర్పాటు కోసం మంగళవారం సీఎం ఏక్‌నాథ్ షిండే తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు ఢిల్లీ పెద్దలు మహారాష్ట్ర తదుపరి సీఎంను నిర్ణయించడం కోసం తర్జనభర్జన పడుతున్నారు.

# స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం అదే: మంత్రి నారా లోకేశ్

**స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై నారా లోకేశ్ సమీక్ష**

**స్కిల్ సెన్సస్ నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉండాలని స్పష్టీకరణ**

**ప్రీ ఎసెస్ మెంట్ తో పాటు అర్హతలను ఇంటిగ్రేట్ చేయాలని సూచన**



అమరావతి: స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ బుధవారం నాడు సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రీ ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల కచ్చితమైన సమాచారం కోసం పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపైనా మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు. ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్ కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# మోదీ, అమిత్ షా నాతో ఫోన్ లో మాట్లాడారు: ఏక్ నాథ్ షిండే



న్యూఢిల్లీ : మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి తిరుగులేని విజయం సాధించినప్పటికీ, సీఎం పదవి ఎవరు చేపట్టాలన్నదానిపై బీజేపీ, శివసేన (షిండే వర్గం) మధ్య ఏకాభిప్రాయం కుదరడంలేదు. ఈ నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే మీడియా సమావేశం నిర్వహించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనతో ఫోన్ లో మాట్లాడారని వెల్లడించారు. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై నా అభిప్రాయం తెలుసుకున్నారు అని వివరించారు. ఏ నిర్ణయం తీసుకున్నా నాకు ఆమోదమేనని చెప్పానని తెలిపారు. ఇక, తన దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్ అని షిండే అభివర్ణించారు. నన్ను నేను ఎప్పుడూ సామాన్యుడిగానే భావిస్తా అని తెలిపారు. మహారాష్ట్ర అభివృద్ధే తనకు ప్రధానం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా గత రెండున్నరేళ్లుగా చేసిన పనులు సంతృప్తినిచ్చాయని షిండే పేర్కొన్నారు. తాము చేపట్టిన సంక్షేమ పథకాలు చూసి ప్రజలు మళ్లీ తమకే పట్టం కట్టారని వివరించారు. తాను ఎప్పడూ బాల్ థాకరే మార్గంలోనే పయనించానని తెలిపారు. కాగా, షిండేకు బీజేపీ హైకమాండ్ ఫోన్ చేయడం, అనంతరం ఆయన మీడియాతో మాట్లాడిన తీరు చూస్తే... సీఎం రేసు నుంచి తప్పుకున్నట్టే కనిపిస్తోంది.

# పర్చూరు, చీరాల నియోజకవర్గాలలో లింగ నిష్పత్తి సరిగా లేకపోవడం ఏమిటి ?



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 27: ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి తేడా అధికంగా ఉంటే సహించేది లేదని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, వృద్ధుల సంక్షేమ శాఖల ప్రభుత్వం కార్యదర్శి, రోల్ అబ్జర్వర్ ఏ సూర్యకుమారి తెలిపారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాపై ఈ ఆర్ ఓ లు, ఏఈఆర్వోలతో బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆమె సమావేశం నిర్వహించారు. పర్చూరు, చీరాలలో నియోజకవర్గాలలో లింగ నిష్పత్తి సరిగా లేకపోవడం ఏమిటని అధికారులను సూర్య కుమారి నిలదీశారు. చీరాల, వేమూరు నియోజకవర్గాలలోని బి ఎల్ వోలు సరిగా పనిచేయడం లేదని గుర్తించామన్నారు. అధికారులు నిర్లిప్తంగా ఉంటే కుదరదన్నారు. గైర్హాజరైన పర్చూరు ఈ ఆర్ ఓ కు మెమో జారీ చేయాలని ఆదేశించారు. మృతల ఓటర్లు తొలగింపు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. కొత్త ఓటర్లను చేర్పించడం కొరకు అన్ని ప్రాంతాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాకు 2.73 లక్షల దరఖాస్తులు వచ్చాయని, తక్షణమే వాటిని విచారించాలన్నారు. గడువులోగా పరిష్కరించాలన్నారు. ఆధార్ అనుసంధానం ప్రక్రియ కేవలం 84 శాతం ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరగాలంటే ప్రతి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. గడిచిన 8 నెలల్లో 3,163 మంది ఓటర్లు వలసలు వెళ్లడంపై ఆరా తీశారు. జనవరిలో సవరణ ఓటర్ల జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లాలో 4,42,377 గృహాలు ఉండగా, 17 లక్షల 90 వేల 116 మంది జనాభా ఉన్నట్లు చెప్పారు. నూతనంగా 14,556 మంది దివ్యాంగులకు ఓటు హక్కు కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలతోనూ అన్ని నియోజకవర్గాలలో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 27వ తేదీ నాటికి జిల్లాలో 12,91,065 ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. యువతకు ఓటు హక్కు కల్పించడానికి క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మృతుల ఓటర్లపై విచారణ జరిపి తొలగిస్తామన్నారు. సీఎంఓకి వెళ్లిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 26 అర్జీలు పీజీ ఆర్ఎస్ లో నమోదు కాగా ఒక్కొక్కటిగా సమీక్షించారు. రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సీఎం, మంత్రులకు వెళ్లిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు తాసిల్దార్లతో ఆర్డీవోలు సమీక్షలు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలోకి తహసిల్దార్లు వెళ్లి విచారించాలని స్పష్టం చేశారు. ల్యాండ్ బ్యాంక్ ను మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ అన్నారు. భవిష్యత్తులో పరిశ్రమలు అభివృద్ధి కోసం భూమి అవసరమన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## కాప్ 29 తంతు

వాతావరణ మార్పుల కారణంగా తలెత్తుతున్న దుష్ప్రభావాలను తగ్గించేందుకు అజర్ బైజాన్‌లోని బాకులో జరిగిన కాప్ 29 సదస్సు ఫలవంతమైన కార్యాచరణను ప్రతిపాదించకుండానే ముగిసింది. ఈనెల 11వ తేదీన మొదలై, 22వ తేదీ వరకూ 12 రోజుల పాటు జరిపిన చర్చలు సంపన్న దేశాల స్వార్థగుణాన్ని, పర్యావరణం పట్ల వాటి పాక్షిక దృష్టిని మరోసారి బయటపెట్టాయి. తాము సృష్టిస్తున్న కాలుష్యాన్ని, కర్బన ఉద్గారాల పాపాన్ని ప్రపంచం నెత్తిన వేసి, తాము చేతులు దులుపుకోవాలన్న అతి తెలివితోనే అవి వ్యవహరించాయి.లదేశాలకు సరిహద్దులు ఉంటాయి కానీ, పర్యావరణాన్ని హరించే కర్బన ఉద్గారాల వ్యాప్తికీ, వాటి పర్యవసానాలకు నియంత్రణ రేఖలు ఉండవు. ధనిక దేశాలు ఏళ్ల తరబడి అనుభవిస్తున్న సర్వ సౌఖ్యాలకు ప్రకృతి వనరులు దహించి వేసి, కీడు ఉద్గారాలను భూగోళం మీదికి వదులుతున్నాయి. ప్రపంచం మొత్తం మీద విడుదలవుతున్న కర్బన ఉద్గారాల్లో 75 శాతం వాటా ధనిక దేశాలదే! సహజ వనరుల విచ్చలవిడి వినియోగంతో తరుముకొస్తున్న ఈ ఉద్గారాల విపత్తు భూరక్షక హరిత వలయానికి చిల్లులు పెట్టి, ప్రపంచం మొత్తాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తోంది. ఈ పాపం పూర్తిగా సంపన్న దేశాలది కాగా, దాని పర్యవసానాలకు బడుగు, వర్ధమాన దేశాలు బలి కావల్సి వస్తోంది. ఈ వాస్తవాన్ని అంగీకరించటానికి, పర్యావరణ పరిరక్షణలో తదనుగుణమైన పాత్ర వహించటానికీ ధనిక దేశాలు సంపూర్ణ సంసిద్ధతను వ్యక్తం చేయటం లేదు. అందువల్ల రోజుల తరబడి సదస్సులు జరిగినా తూతూమంత్రపు తలూపులతోనే అవి తంతుగా మిగిలిపోతున్నాయి.కాప్ 29 సదస్సులో వర్ధమాన దేశాలు ఒక్కతాటిపై నిలిచి, సంపన్న దేశాల నిర్దిష్ట బాధ్యతను గుర్తు చేశాయి. 'ఎంత హరిస్తున్నారో అంత భరించాలి' అన్న న్యాయబద్ధమైన హితవుతో ఏటా 1.3 లక్షల కోట్ల డాలర్లను పర్యావరణ రక్షణకు వెచ్చించాలని కోరాయి. కానీ, ధనిక దేశాల సన్నద్ధత 30 వేల కోట్ల డాలర్ల దగ్గరే ఆగిపోయింది! ఈపాటిదానికి పన్నెండు రోజుల పాటు పర్యావరణ హితమంటూ ప్రపంచమంత రాగం తీయటం దేనికి? ఏ దేశం ఎంత కాలుష్య కారకమవుతుందో, ఏ దేశం ఎంతెంత పచ్చదనంతో ప్రపంచపు ఆరోగ్యానికి కారణమవుతుందో పక్కాగా లెక్కలను అనేక నివేదికలు ఘోషిస్తూనే ఉన్నాయి. అలాంటప్పుడు పర్యావరణ ధ్వంస సంపన్న దేశాలు హరిత సౌభాగ్యానికి తోడ్పడుతున్న వర్ధమాన దేశాలకు నిండుగా నిధులిచ్చి, ప్రోత్సహించటం అత్యంత అవసరమైన బాధ్యత. ఆ కనీస వివేచనను విడిచిపెట్టి, కొద్దిపాటి విదిలింపులతోనే సరిపెట్టటం, అదేదో తమ దాతృత్వ గుణానికి దాఖలాలా వ్యవహరించటం సబబు కాదు. పైగా ఈపాటి మాటకైనా ఆచరణ ఏమాత్రంగా ఉంటుందన్నది సందేహాస్పదమే! క్లయిమేట్ ఫైనాన్స్ కింద ఏటా 10 వేల కోట్ల డాలర్లు ఇస్తామని 2009లో సంపన్న దేశాలు ఒప్పుకున్నాయి. కానీ, గడచిన పదమూడేళ్లలో దానిని పాటించింది ఒక్కసారే! ఇలాంటి మాట తప్పుడు తంతుతో పర్యావరణానికి ఏమాత్రమూ మేలు జరగదు.ధనిక దేశాల పక్షపాత వైఖరిని, బాధ్యతారాహిత్యాన్ని వర్ధమాన దేశాలు గుర్తించి, గర్హించటం దాదాపు ప్రతి కాప్ సదస్సులోనూ జరుగుతోంది. ఈసారి కూడా తగిన మొత్తంలో పర్యావరణ నిధిని ఇవ్వాల్సిందేనని సంపన్న దేశాలను వర్ధమాన దేశాల ప్రతినిధులు నిలదీసిన ప్రతిసారీ హర్షధ్వానాలు మార్మోగాయి. ”సంపన్న దేశాల వద్ద నిధులు లేక కాదుబీ అవి భౌగోళిక రాజకీయాలకు పాల్పడడం వల్లనే ఈ సమస్య ఉత్పన్నమవుతోంది” అని కొలంబియా పర్యావరణ శాఖ మంత్రి సుశానా మహ్మద్ వ్యాఖ్యానించినప్పుడు ప్రతినిధులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సదస్సు నీడన సంపన్న దేశాలు తమ వ్యాపారాలను విస్తరించుకోవటానికి అనేక ప్రతిపాదనలను, ఒప్పందాలను ముందుకు తెచ్చాయి. క్లయిమేట్ ఫైనాన్స్‌ని అంతర్జాతీయ పెట్టుబడుల వ్యూహంగా మార్చే పన్నాగాలకు పదును పెట్టాయి. కర్బన ఉద్గారాలను తగ్గించే ప్రాజెక్టులకు పెట్టుబడులు పెడతామంటూ కార్పొరేటు దిగ్గజాలు బరిలోకి దిగటం ఇందులో భాగమే! అసలు ప్రమాదాన్ని చిత్తశుద్ధితో ఎదుర్కోకుండా లాభార్జన దుర్బుద్ధితో వ్యవహరిస్తే భూగోళం మరింత రుజాగ్రస్తం అవుతుంది. ఈ ఎత్తుగడలను తుత్తునియలు చేస్తూ, సంపన్న దేశాల మెడ మీద బాధ్యతల కాడిని మోపటం వర్ధమాన దేశాల ఉమ్మడి

# బయటకు రావాలంటే భయం... భయం



# భయం గుప్పెట్లో బాపట్ల జనం



- ప్రజల పై విరుచుకు పడుతున్న గ్రామసింహాలు....
- మరోవైపు వానరుల దాడులు....
- ప్రదాన రహదారులను స్తంబింపచేస్తున్న గోవుల మందలు...
- అడవుల్లా మారుతున్న పురవీదులు....
- ప్రజలకు మాత్రం తప్పదు పన్నుల భాదుడు...
- ప్రజల డబ్బులతో నిండుతున్నాయి అధికారుల జేబులు

రాయల్ జర్నలిజం (బాపట్ల ప్రత్యేక ప్రతినిధి) నవంబర్ 27 : భయటకు వస్తే చాలు క్షేమంగా తిరిగి వేళతామన్న నమ్మకం కరువయ్యిందని ప్రజలు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. రోజు రోజుకు వీధి కుక్కల సంఖ్య పెరిగిపోతుంది, పదుల సంఖ్య నుండి వందలు, వేలల్లో కి చేరుకుంది, వీటికి రాత్రి పగలు బేదం లేకుండా ప్రజల పై దాడులకు తేగాబడుతున్నాయి, చిన్నారులు వంటరిగా బయటకు వస్తే చాలు చీల్చి చండాడి ప్రాణాలు సైతం తీస్తున్న సంఘటన కో-కొల్లలు, వాహన చోదకులను వెంబడించి వారిని వాహన ప్రమాదాలకు గుర్తై ప్రాణాలు కోల్పోయిన సంఘటన లేకపోలేదు, పాదచారుల కాళ్ళ పిక్కలను తోక్కల్లా పీకుతున్నాయి. వీధి శునకాల బెడద ఒకటైతే మరోవైపు కోతుల గుంపులు దాడులకు తెగబడుతున్నాయి. ఇతెవల కాలం లో స్థానిక కొట్రా వారి వీడికి చెందిన ఓ మహిళ కూరగాయల మార్కెట్ కు వెళు తుండగా కోతుల గుంపు ఆమె పై కి దూకి దాడి చేసి ఆమెను ఘాయపరచిన సంగతి విదితమే, బయటకు రావాలంటే ప్రజలు ప్రాణాలు అరచేత పెట్టుకుని రావలసిన పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి శునకాలు, కోతుల గుంపును తప్పకొని ప్రధాన రహదారిలోకి వస్తే దారికి అడ్డంగా ఆవులు గుంపులుగా పండుకొని దరిశనమిస్తాయి, కొన్ని ఆవులు రోడ్డు పై నడుస్తూ వెళుతూ హటాత్తుగా వాహన చోదకులకు అడ్డురావటం తో వాహన చోదకులు ప్రమాదానికి గుర్తై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలూ లేకపోలేదు.. ఇ0త జరుగుతున్నా తమకేమీ పట్టదన్నట్లు సంబందిత అధికారులు మాత్రం నిమ్మకు నీరద్దినట్లు గమ్ముగుండిపోయారు. కేవలం నెల అయ్యేసరికి మాకు జీతాలు వస్తున్నాయా .. లేదా ! బల్ల క్రింద ఆదాయం బాగా అందుతు0దా.. లేదా ! అని మాత్రం చూస్తుంటారు, వారి ఆదాయానికి గండి పడితే మాత్రం పన్నుల వసూళ్ళు పేరుతో ప్రజలను పీక్కు తింటూ ఉంటారు. ప్రజల నుండి పన్నుల రూపంలో మనం



తీసుకు0టున్న జీతాలకు ప్రజలకు ఈమాత్రం న్యాయం చేస్తున్నామా అని ఆలోచి ంచే అధికారులే కరువ య్యారు. ప్రభుత్వం మారింది, పాల కులు మారారు, పురపా లక సంఘం అధికా రులు కూడా ఎందరో మారారు కానీ సమ స్య మాత్రం అక్కడే ఉండిపో యింది. పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశామని గత ప్రభు త్వం నాయకులు చాటు కుంటే, కేవలం గుం తల రోడ్లు మాత్రమే మిగిల్చారని నేటి ప్రభుత్వం గత ప్రభుత్వం పై విమర్శలు గిప్పించింది. ఇంతకు రోడ్లు ఎందుకు? ప్రజలు స్వేచ్ఛగా తిరగ టానికి... మరి రోడ్ల పై ప్రజలు స్వేచ్ఛగా తిరిగే పరిస్తితి ఎక్కడుంది అని అటు ప్రభుత్వాన్ని,



ఇటు అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులు, నాయకులు కారులలో తిరుగుతూ ఉంటె పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు ఎలా తెలుస్తాయి.. ఒక్క సారి ఉన్నత స్థాయి అధికారులు, నాయకులు కుడా రాత్రి సమయం లో కాలి నడకన పురవీదుల్లో తిరిగిన రోజు వీధి కుక్కలతో ప్రజలు పడుతున్న నేటి కష్టాలు అర్ధమౌతాయని ప్రజలు వాపోతున్నారు. అధికారులు, నాయకులు ఇప్పటికైనా స్పందించి వీధి కుక్కలను అరికట్టే విదంగా చెర్యలు తీసుకోవాలని, లేని పక్షం లో రాబోయే రోజుల్లో ఆ ప్రాంతాలలో నివసించే జనాబా సంఖ్య కంటే కుక్కల సంఖ్యా ఎక్కువగా కనిపిస్తుంది, ఓ కుటుంభంలో ఒక్క బిడ్డకు జన్మనివ్వాలంటే సుమారు ఒక సంవత్సర కాలం పడుతుంది, అదే కుక్కల జాతిలో తల్లి కుక్క కేవలం ఆరునెలల్లో ఒకేసారి ఐదు లేక ఆరు పిల్లలకు జన్మని స్తుంది, అంటే సంవత్సర కాలం లో పది నుండి పన్నెండు పిల్లలకు నమ నిస్తు0ది.. ఈ విదంగా చూసుకుంటే రాబో యే రోజుల్లో కుక్కల సంఖ్య భారీగా పెరిగిపోతుందని స్తాని కుల అంచనా.. ఇప్పటికైనా అధికా రులు స్పందించి పరి ష్కార మార్గం చూడకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు రోడ్డు పై తిరగాలంటే వీది కుక్కలను అరికట్టవలసిన పరిస్థితి వుం దని, అదేవిదంగా కోతుల దా డులకు గురికాకుండా ప్రజలను కాపాడాలని, ప్రదాన రహ దారుల పై గోవులపై తిర గకుండా చెర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై సమగ్ర సర్వే నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల ) నవంబర్ 27: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై సమగ్ర సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎంఎస్ఎంఇ(సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల) నిర్వహణ సర్వేపై బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా, మండల స్థాయి అధికారులకు వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు. పరిశ్రమలను గుర్తించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అత్యాధునికమైన సర్వే సపోర్ట్ యాప్ లో ఎం ఎస్ ఎం ఈ లను నిక్షిప్తం చేయాలన్నారు. ఈనెల 29 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్ లను సైతం క్యాటగిరి-1, క్యాటగిరి-2, క్యాటగిరి-3 కింద నిర్ధారించాలన్నారు. చిన్న పరిశ్రమలు, వివిధ ఉత్పత్తులు ఉండే వ్యాపారాలను సైతం ఇందులో చేర్చాలన్నారు. సర్వే కి సంబంధించిన వివరాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం ఏ జయలక్ష్మి, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎం మధు, జోనల్ మేనేజర్ కె మంగాదేవి, పరిశ్రమల శాఖ ఏడి ఏ సుమధుర వాణి, ఐపీఓ వి సురేంద్ర, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, మండలాల నుంచి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ అమలు చేయాలి... వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి:జెల్డీ భాగ్య శ్రీధర్ డిమాండ్

రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 27: ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేసి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి జెల్డీ భాగ్య శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర హామీలను కూడా తక్షణమే అమలు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం నిర్వహించి ముఖ్య ఉద్దేశం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చేయకపోవడం వల్ల వ్యవసాయ కార్మికుల పిల్లల ఫీజులు పెనుభారంగా మారి చదువులు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో గ్రామాల్లో, పట్టణాల్లో నివసిస్తున్న పేద ప్రజానికానికి ఎంతో కొంత కుటుంబాలకు ఆర్థిక సహాయం తోడువుతుందని, సూపర్ సిక్స్ హామీలు



అమలు కాకపోవడంతో పేదలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని శ్రీధర్ అన్నారు. స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు అందించాలని, సాంకేతిక కారణాలను పక్కన పెట్టి అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ల ఇవ్వాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి తక్షణమే చెల్లించాలని, ప్రతి రైతుకి ఏటా 20, 000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని, మహిళలకు చేయూత పథకం తక్షణమే అమలు చేయాలని, ఇంటింటికి రక్షిత త్రాగు నీరు అందించాలని, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను 3 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలని, పేదలకు పశువులు కొనుగోళ్లు, దాణా, మందులు కొనుగోళ్లపై సబ్సిడీలు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గోకులాలు ఏర్పాటు చేసి పశువులు మేత కోసం బంజరు భూములు కేటాయించాలని, వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాయితీలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను గొప్పగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల ) నవంబర్ 27బీ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయడానికి అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో స్థానిక బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ముందస్తు ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను గొప్పగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని 1,431 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సమావేశాలు జరపాలన్నారు. అతిథులంతా ఒకేచోట లేకుండా ప్రతి పాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఐదు నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా, 23 తరగతి గదులలో 912 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. పాఠశాలలో చదువుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలలో వసతి పొందుతున్న విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారి తల్లిదండ్రులకు ఆహ్వానం పంపాలన్నారు. పట్టణంలో ఉండే విద్యార్థుల తల్లిదండ్రులకు ఘనంగా ఆహ్వానం పంపాలన్నారు. ఆహ్వానించే ప్రక్రియలో సచివాలయాల సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేశామని, కమిటీకి కోఆర్డినేటర్ గా రేపల్లె ఆర్డిఓ వ్యవహరిస్తారన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ పై సమీక్షించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు, లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ, వాహనాల పార్కింగ్ నిర్వహణ జిల్లా ఎస్పీ వ్యవహరించాలన్నారు. హెలిప్యాడ్ నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యత చీరాల ఆర్డిఓదేనన్నారు. సమావేశ ప్రాంగణం డిపిఓ పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అల్పాహారం, భోజనం ఏర్పాటు ప్రక్రియ డిఎస్ఓ కు అప్పగించారు. మున్సిపల్ పాఠశాల లోపల, వెలుపల పారిశుద్ధ్యం బాధ్యత చీరాల మున్సిపల్ కమిషనర్ దేనన్నారు. విద్యార్థుల తల్లులతో నిర్వహించే ముగ్గుల పోటీలు మహిళా, శిశు సంక్షేమ శాఖ పిడి పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి నిర్వహించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్స్ కమిటీ కోఆర్డినేటర్ గా ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ పర్యవేక్షించాలన్నారు. పర్యావరణ సంరక్షణ కమిటీకి అగ్నిమాపక శాఖ అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే సమావేశ వేదిక డ్వామా పిడి, అలంకరించే బాధ్యత ఉద్యానవన శాఖ అధికారిది అని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాకుమానును సందర్శించిన..... జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి



రాయల్ జర్నలిజం (కాకుమాను) స్థానిక కాకుమాను మండల పరిధిలోని కొల్లిమర్ల, పాండ్రపాడు, కాకుమాను గ్రామాలను సందర్శించి, ప్రభుత్వ సంస్థల్లో తనిఖీ నిర్వహించారు. కాకుమాను గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి అక్కడ వసతులపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని తిన్నారు. మెనూ ప్రకారమే భోజనాన్ని అందించాలని స్థానిక అధికారులను ఆమె ఆదేశించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాకుమాను మండలంలో కొల్లిమర్ల గ్రామంలోసిసిరోడ్డుతనిఖీ,పాండ్రపాడులో అంగన్వాడి భవనంతో పాటు అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నానని పేర్కొన్నారు .అభివృద్ధి పనులు కొన్ని గ్రామాల్లో ప్రారంభదశలో ఉన్నాయని మరికొన్ని పనులకు టెండర్లు పిలవాల్సి ఉందని వాటిని కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు.రైతులకు వరి పంట కోత దశలో ఉన్నందున అల్పపీడన ప్రభావం రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో మండల జడ్పిటిసి ముజావర్ గుల్జార్ బేగం,తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో యుగకీర్తి,పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజారమ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిఫార్సు మేరకే ఎరువులు వాడితే పెట్టుబడి తగ్గించుకోవచ్చు...




రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 27: ఆంధ్రప్రదేశ్లో సాగు చేస్తున్న వ్యవసాయ భూములలో భాస్వరం, పొటాషియం పోషకాలు కొద్దిగా ఎక్కువగానే ఉన్నాయి. భూసార పరీక్షల పత్రాలలో సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులు వాడటం వల్లన పంట పెట్టుబడి ఎక్కువగా కాకుండా ఉంటుందని బాపట్ల ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్ బాల మురళి నాయక్ అన్నారు. బుధవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ బాపట్ల ఏరియా కో-ఆర్డినేటర్ ఎం శ్రీలత అధ్యక్షతన మండలంలోని ఎస్సీ, ఎస్టి రైతులకు భూసార పరీక్షల ఫలితాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమునకు బాపట్ల ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్ బాల మురళి నాయక్, ఏరువాక కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ ఎం. ఉషా మరియు డిబిఆర్సి రీజనల్ కో-ఆర్డినేటర్ గార్ల కోటేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల మురళి నాయక్ మాట్లాడుతూ రైతులు కాంప్లెక్స్ ఎరువులు తగ్గించి సూటీ ఎరువులు వాడకం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చు, అప్పుడు భూసారం పెంచుకొనుటకు రసాయన ఎరువులు తగ్గించుకొని, పచ్చి రొట్టె ఎరువులు, పశువుల ఎరువులు వాడుకుంటే నేల ఆరోగ్యం మెరుగుపడటం కాకుండా సేంద్రియ గర్భము పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన వివరించారు. అనంతరం ఏరువాక కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ ఎం. ఉష మాట్లాడుతూ భూసార పరీక్షల సిఫార్సు చేసిన దానికంటే ఎరువులు మోతాదు మించి ఎరువులు వాడటం ద్వారా పంట బాగా ఎదిగి పురుగు, తెగుళ్ల ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుంది. ఇటువంటి పరిస్థితులలో కాండం తొలిచే పురుగు, ఆకు ముడత, ఉల్లికోడ్ మరియు పాము పొడ తెగులు వచ్చే అవకాశం ఉంటుంది, తద్వారా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు మేరకు రసాయన ఎరువులు వినియోగం మరియు మందులు వినియోగం చేయాలి ఆమె తెలియజేశారు. అనతరం డిబిఆర్సి రీజనల్ కో-ఆర్డినేటర్ గార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు చావు చేస్తున్న పైర్లకు ముందస్తుగా చేసిన భూసార పరీక్షల మేరకు అవసరమైన ఎరువులువాడాలి, ఎరువులు కావలసినవారు గ్రామ రైతు సేవ కేంద్రాలలో వినియోగించుకొని ఎరువులు, విత్తనాలు పొందాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్షలు చేయించుకున్న రైతులకు సర్టిఫికెట్స్ బహుకరణ చేశారు.

# కార్తీక బ్రాహ్మణ వన సమారాధన



రామసముద్రం. నవంబర్ 27 రాయల జర్నలిజం. రామస ముద్రం సమీపంలోని బరిడేపల్లి తిరుమల దేవర గుడి వద్ద కార్తీక బ్రాహ్మణ వనసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ధాత్రి పూజ, ఆలయంలో అభిషేకాలు చేసి ఉసిరి చెట్టును నాటారు. మదనపల్లి,పుంగనూరుకు చెందిన బ్రాహ్మణ ప్రతినిధులతో పాటు అధిక సంఖ్యలో బ్రాహ్మణులు హాజరయ్యారు. అలాగే వన భోజన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం వరకు ఆటలపోటీలు నిర్వహించి అక్కడే గడిపారు. ప్రతి ఏటా కార్తీక వన మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీఅన్నారు.

# ప్రతి ఒక్కరూ రహదారుల భద్రతా ప్రమాణాలు పాటించాలి

రాయల్ జర్నలిజం,రాయచోటి, నవంబర్ 27 :ప్రజల ప్రాణభద్రత మనందరి సామాజిక బాధ్యత. ఆ దిశగా జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అజెండా అంశాలపై సమీక్షించారు. ఇందులో... జూలై, ఆగస్టు, సెప్టెంబర్ %డ% అక్టోబర్ నెలల ప్రమాద డేటా విశ్లేషణ మరియు 3 కంటే ఎక్కువ మరణాలపై ఉమ్మడి తనిఖీ అంశాలపై సమీక్షించారు. ఇంటిగ్రేటెడ్ రోడ్డు యాక్సిడెంట్స్ అండ్ డెత్ డేటా పై సమీక్షించారు. వచ్చే ఏడాది 2024-2025 కోసం జాతీయ రహదారులు మరియు రాష్ట్ర రహదారులలో బ్లాక్ స్పాట్లను గుర్తించి, సరిదిద్దడానికి కార్యాచరణ ప్రణాళికను అమలు పరచడం, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు పరిహారం మరియు గత రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు.ఇందులో 2023 మరియు 2024లో ఇప్పటి వరకు చోటు చేసుకున్న ప్రమాదాలపై సమీక్షించారు. 2023లో మొత్తం 593 ప్రమాదాలు జరుగగా, ఇందులో 274 ప్రాణాంతకం కేసులు, 319 ప్రాణాంతకం కానివి, 314 మరణాలు, 786 మంది గాయపడినట్లు తెలిపారు. అలాగే 2024లో అక్టోబర్ మా సాంతం వరకు మొత్తం 533 ప్రమాదాలు జరుగగా, ఇందులో 255 ప్రాణాంతకం కేసులు, 278 ప్రాణాంతకం కానివి, 289 మరణాలు, 656 మంది గాయపడినట్లు నివేదికలు సూచిస్తున్నాయని... ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జూలై నుంచి అక్టోబర్ మాసం వరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించిన ఫలితంగా గతంలో ఇదే సమయానికి 2023 కంటే 2024లో 10.11 శాతం రోడ్డు ప్రమాదాలలో ఓగ్గుదల ఉన్నట్లు అధికారులు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాలు వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో... రవాణా శాఖ, పోలీసు మరియు అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని, అవగాహనతోనే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.వాహనాల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో... బారికేడ్స్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్లు, ఆసుపత్రులు ఉన్నచోట స్పీడ్ బ్రేకర్స్, బేరి గేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ పై అవగాహనతో ఉండాలని, రోడ్ సేఫ్టీ లో పాటించాల్సిన నిబంధనలు తప్పకుండా పాటిం చాలన్నారు. అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈ విషయమై ప్రతి ఒక్కరూ సీరియస్ గా ఆలోచించాలన్నారు. మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, మందు కొట్టి డ్రైవ్ చేయడం, అధిక వేగంతో వెళ్లడం, చిన్నపిల్లలకు టూవీలర్ ఇవ్వడం లాంటివి చేయరాదన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ వాడాలని, కార్లు, ఇతర వాహనాల్లో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. రహదారి భద్రతపై అవగాహన ఉంటే ప్రమాదాల నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ వారి కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరు సురక్షితంగా బయటికి వెళ్లి తిరిగి వచ్చేలా జాగ్రత్తగా పాటించాలన్నారు. జీవితం కంటే ఏది ముఖ్యం కాదని తెలుసుకోవాలన్నారు. అతివేగం ప్రమాదకరం. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాలలు కళాశాలలు ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, బస్సులు ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామాగ్రి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అన్ని బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి రహదారి మలుపు వద్ద



సూచిక బోర్డులు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో హిట్ అండ్ రన్ 24 కేసులకు పరిహారం ఇంకను మంజూరు చేయాల్సి ఉందని ఈ విషయంలో 15 రోజుల్లోగా పరిహారం మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా... యువతకు బైకులు, కార్లను ఇచ్చే తల్లిదండ్రులు కూడా అతివేగం రోడ్లపై బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచించాలని కోరారు. రోడ్డు భద్రతా ప్రమాదాలను అరికట్టడంలో తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యతను స్వీకరించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు సలహాలు జారీ చేశారు. సమావేశ ప్రారంభంలో జిల్లా రవాణా అధికారి రోడ్డు భద్రత అజెండా అంశాలలో తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్కు వివరించారు. 2024లో మొత్తం 11 64 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. గత జూలై నుంచి అక్టోబర్ వరకు ఉల్లంఘన వారీగా 6380 కేసులకు మోటారు వాహనాల చలాన్లు జారీ చేసినట్లు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు హిట్ అండ్ రన్ కేసులు పెద్ద వాహనాలు, లారీ డ్రైవర్లకు రాత్రి వేళల్లో 9.30 నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు టోల్ గేట్ల వద్ద వాష్ అండ్ గో కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు..ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ల మేఘస్వరూప్, నైదియాదేవి, ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా రవాణా అధికారి ప్రసాదు, ఎంవీఐలు, పోలీస్ శాఖ అధికారులు, డిఎస్పీలు, ఎన్హెచ్ఏఐ, ఆర్అండ్బి, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ

## విద్యార్థుల చేత ర్యాలీ మానవహారం నిర్వహణ.




రామసముద్రం.నవంబర్ 27 రాయల్ జర్నలిజం: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల తో బాల్య వివాహాల ముక్త్ భారత్ ప్రతిజ్ఞ రామసముద్రంలో నిర్వహించారు.ఎంపీడీవో భాను ప్రసాద్ ఎంఈఓ హేమలత, ఎస్సై వెంకటసుబ్బయ్య జూనియర్ కళాశాల నుండి ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థులతో లింగ ఆధారిత జాతీయ ప్రచారంపై ర్యాలీ మరియు ప్రతిజ్ఞ నిర్వహించారు.చెక్పోస్ట్ కూడాలలో విద్యార్థుల చేత మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాను ప్రసాద్,ఎంఈఓ హేమలత,ఎస్ఐ వెంకటసుబ్బయ్య, ఏపీఎం,ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకాంతమ్మ ఎస్ హెచ్ జి మహిళలు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం దిన పత్రిక ROYAL JOURNALISM

# అంగన్ వాడి కేంద్రాలకు సి.ఎస్.ఆర్.నిధులతో వసతులు

**సి.ఎస్.ఆర్.నిధులు సమకూర్చిన ఎస్.బి.ఐ.**

**కొండకరకాం అంగన్వాడీలకు కలర్ టీవి, వంటపాత్రలు, ఆటవస్తువులు, స్టడీ మెటీరియల్ పంపిణీ**



**విజయనగరం,**:రాష్ట్రంలో కొన్ని అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు విజయనగరం మండలం కొండకరకాం గ్రామములో గల మూడు అంగన్వాడీ కేంద్రాలకు స్టేట్ బ్యాంక్ పాన్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్)లో భాగంగా... మూడు అంగన్వాడీ కేంద్రాల్లో గల చిన్నారులకు టీవి, వంటపాత్రలు, ఆట వస్తువులు, స్టడీ మెటీరియల్ వాటర్ ఫిల్టర్ లు, బాటిల్ లు వంటి కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని సమకూర్చి వాటిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ పాన్ ఇండియా సి.ఏస్.ఆర్ కార్యక్రమాల్లో భాగంగా సామాజిక బాధ్యతగా విజయనగరం జిల్లాల్లో అనేక అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులకు కావలసి ఉన్న నిత్యం అవసరమగు సామాగ్రిని సమకూర్చినందుకు అమరావతి సర్కిల్ ఏపీ ఇన్చార్జి అధికారి త్రిపాఠికి ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు బాలలకు అవసరమగు విద్యా సామగ్రి, సమతుల్య ఆహారం,మౌలిక సదుపాయాలు,వసతి కల్పన గురించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు ఏ.శాంతి కుమారి, నోడల్ అధికారి విజయలక్ష్మి, ప్రాజెక్టు అధికారి జీ ప్రసన్న, మిత్రా హొలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మి రెడ్డి , ఎం డి పునితా రెడ్డి, ఎంపీటీసీ ఆదినారాయణ, సచివాలయం, అంగన్వాడీ సిబ్బంది అరుణ కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 29న టెలికాం వినియోగదారుల సదస్సు

**శ్రీకాకుళం,**:వినియోగదారుల హక్కులు, బిఎస్ఎన్ఎల్ సేవలపై ఈనెల 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కేంద్రంలోని సంచార భవన్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ నాయుడు మర్రి తెలిపారు. ఈ సదస్సులో టెలికామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియాలో రిజిస్టర్ అయిన కన్స్యూమర్ అడ్వొకేసీ గ్రూప్ మెంబెర్స్ పరిశీలకులుగా పాల్గొంటారని చెప్పారు. ఈ సదస్సుకు ఆన్లైన్ ద్వారా కూడా గూగుల్ మీట్ లింక్https://meet.google.com/pac-dsct-svq లింకు ద్వారా వినియోగదారులు హాజరు కావచ్చని, తమ సమస్యలు, సలహాలు తెలియజేయవచ్చని తెలిపారు.

**శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో..**

# వైభవంగా లక్ష కుంకుమార్చన



**తిరుపతి,**తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం ఉదయం లక్ష కుంకుమార్చన సేవ వైభవంగా జరిగింది.హిందూ సనాతన ధర్మంలో కుంకుమకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. వివాహితురాలైన మహిళ నుదుట కుంకుమ ధరించడం వల్ల భర్త దీర్ఘాయుష్షు పొందుతాడని హిందూ ధర్మం చెబుతోంది. లక్ష్మీ, సరస్వతి, పార్వతి అమ్మవార్ల పేర్లతో పిలుస్తున్న శక్తి అమ్మవారికి ప్రతిరూపంగా సింధూరం లేదా కుంకుమకు ప్రాశస్త్యం ఉంది. అమ్మవారి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు లాంటి భారీ ఉత్సవాలను నిర్వహించే ముందు అర్చకులు లక్ష కుంకుమార్చన నిర్వహించడం సంప్రదాయం. ఈ విశిష్టమైన సేవ ద్వారా అమ్మవారు ప్రసన్నమై ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా ఆశీర్వదిస్తారని అర్చకులు తెలిపారు. ఆలయంలోని శ్రీకృష్ణ ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారిని ఆశీనులను చేసి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీ సహస్ర నామాలను



వల్లిస్తూ అమ్మవారిని కుంకుమతో అర్చన చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో గౌతమి, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, పాంచరాత్ర ఆగమసలహాదారు మణికంఠ భట్టర్, అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కిషోరి వికాసం-2.0..**

# శిక్షకుల శిక్షణాతో అవగాహన పెంచుకోవాలి

**ఏలూరు జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా మార్చాలి: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు,**:జిల్లాస్థాయి నుంచి మండల, గ్రామస్థాయి వరకు ప్రతి స్థాయిలోను కిషోరి వికాసం-2.0 స్థాయిలో శిక్షకుల శిక్షణా కార్యక్రమం ద్వార అవగాహన పెంచుకొని.. పకడ్బందీగా చట్టాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోరి వికాసం-2.0 జిల్లాస్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం జిల్లా ఐసిడిఎస్ పిడి కె. పద్మవతి అధ్యక్షతన జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. అనంతరం బాల్యవివాహాల వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు, శిక్షణా కార్యక్రమానికి హాజరైన శిక్షణ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. తదుపరి కిషోరి వికాసం-2.0 కిషోరి బాలికా స్వేచ్ఛా సంపూర్ణ సాధికారిత కోసం ఏలూరు జిల్లాకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి మాట్లాడుతూ, జిల్లాలో మహిళా అభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ అధికారులు కిషోరి వికాసం శిక్షకుల శిక్షణా కార్యక్రమం ద్వారా జిల్లాస్థాయి శిక్షణ అందించడానికి నియమించిన టీమ్ సభ్యులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకొని పూర్తిస్థాయిలో అవగాహన కలిగి తద్వారా మండల , గ్రామస్థాయి సభ్యులకు శిక్షణ ఇచ్చి కిషోర్ వికాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతోపాటు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు వాటినుండి బాలికలు ఎదుర్కొనే మార్గాలు గురించి అవగాహన కల్పిస్తారని, బాల్యవివాహాల నివారణ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని బాల్య వివాహాలు జరగడం వలన ఆడపిల్లలు భవిష్యత్ లో ఎదుర్కొనే సమస్యలు గురించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ వర్కర్లు, సూపర్ వైజర్లు, పాఠశాల ఉపాధ్యాయులు బాల్యవివాహాల జరిగే సమాచారాన్ని సంబంధిత అధికారులకు, టోల్ ఫ్రీ నెం. 1098 కు చేరవేయాలని చెప్పారు. బాల్యవివాహాల చట్టం ప్రకారం 11 సంవత్సరాల నుంచి 18 ఏళ్ల వరకు బాల్య వివాహాలు నిషేధమన్నారు. బాలికలకు విద్యా, న్యూట్రిషన్, ఐరన్ లోపం, ఆరోగ్యం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, యోగా, ఫిట్ నెస్ తదితర అంశాలపై శిక్షణ లో ఉన్న ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఏలూరు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సూర్యచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ బాలహక్కుల కమీషన్ సభ్యులు రాజేంద్రప్రసాద్, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిఎంహెచ్ఓ ఇన్ చార్జి డా. జ్యోతి, డిసిపిఓ సిహెచ్ సూర్యచక్రవేణి, మాస్టర్ ట్రైనీస్, వివిధ ప్రభుత్వ శాఖల కమిటీ సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

- **ఎంఎస్ఎంఈ, ఖాదీ బోర్డు ద్వారా యూనిట్ల ఏర్పాటు: సబ్సిడీ రుణాలు, యూనిట్లపై విస్తృత ప్రచారం**
- **20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం: మంత్రి సవిత**
- **ఏపీ ఖాదీ గ్రామీణ బోర్డు చైర్మన్ గా కేకే చౌదరితో ప్రమాణం**




**విజయవాడ,**ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు మంత్రి సవిత. ఇందుకోసం ఎంఎస్ఎంఈ, ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు, సబ్సిడీ రుణాలు అందజేయనున్నామన్నారు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత. బుధవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీ ఖాదీ గ్రామీణ బోర్డు చైర్మన్ గా నియమితులైన కేకే చౌదరితో మంత్రి సవిత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే 5 అయిదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కష్టపడుతున్నారు. దీనిలో భాగంగా ఎంఎస్ఎంఈలు, రాష్ట్ర ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా ఎనిమిదో తరగతి నుంచి పీజీ వరకు విద్యనభ్యసించిన ఔత్సాహికులతో యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు, సబ్సిడీ రుణాలు అందజేయనున్నామన్నారు. ప్రతి జిల్లాలోనూ, నియోజక వర్గాల్లోనూ విరివిగా యూనిట్ల ఏర్పాటుచేసి, ఉపాధి అవకాశాలు మెరుగు పర్చనున్నామన్నారు. యూనిట్ల ఏర్పాటు, సబ్సిడీ రుణాల మంజూరుపై ప్రతి నియోజక వర్గంలోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. . ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ఖాదీ గ్రామీణ బోర్డు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కేకే చౌదరిని అభినందిస్తూ...ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వివరాలు, పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

**కష్టకాలంలో కష్టపడిన వారికి అందలం:** గడిచిన 5 ఏళ్లలో రాష్ట్రంలో రాక్షస పాలన సాగిందని మంత్రి సవిత తెలిపారు. టీడీపీని భూస్థాపితం చేయాలన్న కుట్రతో తమ పార్టీ నేతలను, కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు, వేధింపులకు పాల్పడ్డారన్నారు. టీడీపీలో చురుకుగా పనిచేసేవారిని గుర్తించి, వారిపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారన్నారు. తనపైనా 18 అక్రమ కేసులు బనాయించారని మంత్రి తెలిపారు. జగన్ రెడ్డి రాక్షస పాలనను అంతమొందించడానికి యువగళం పేరుతో మంత్రి నారా లోకేశ్ స్వయంగా రంగంలోకి దిగారన్నారు. భువనమ్మ, బ్రాహ్మిణమ్మ...లోకేశ్ కు వీరతిలకం దిద్ది అండగా నిలిచారన్నారు. ఈ పోరాటంలో లోకేశ్ వెంట కేకే చౌదరి వంటి యువకులు నిలిచి... జగన్ రెడ్డి రాక్షస పాలనకు చరమగీతం పాడారన్నారు. కష్టకాలంలో భుజాన జెండా మోసిన కార్యకర్తలకు, నాయకులకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అందులో భాగంగానే పార్టీ కోసం కష్టపడినవారికి ఇటీవల ప్రకటించిన వివిధ కార్పొరేషన్ల పాలకమండళ్లలో అవకాశమిచ్చారన్నారు. అంతకుముందు ఏపీ ఖాదీ గ్రామీణ బోర్డు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కేకే చౌదరికి మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి, ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు, ఏపీ ఖాదీ బోర్డు సీఈవో విజయరాఘవ నాయక్, టీడీపీ నాయకులు రూపానందరెడ్డి, కస్తూరి విశ్వనాథ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మధుర స్మృతులను మిగిల్చేలా మెగా సమావేశాలు

- **పిటిఎం లపై నేటి నుండే కార్యాచరణ రూపొందించాలి**
- **ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం**



**విజయనగరం,** మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకావాలన్నారు కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్. మధుర స్మృతులను మిగిల్చేలా ఒక పండుగ వాతావరణంలో వీటిని నిర్వహించాలని ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. ఎంఈఓలు, హెడ్ మాష్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ద డిసెంబరు 7న నిర్వహించే ఈ మెగా సమావేశాలపై కలెక్టర్ అంబేద్కర్ చక్కటి దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలను, కార్యక్రమం షెడ్యూల్ను కలెక్టర్ అందరికీ వివరించారు. ఒక చక్కని జ్ఞాపకంలా మిగిలిపోయే విధంగా ఈ సమావేశాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు, ప్రజా ప్రతినిధులు, స్ఫూర్తి దాయక వ్యక్తులను, పాఠశాల పూర్వ విద్యార్థులను, పాఠశాల యాజమాన్య కమిటీని, దాతలను దీనిలో భాగస్వాములను చేయాలని చెప్పారు. దీనికోసం రేపటి నుంచే పాఠశాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి, శుక్రవారం నాటికి ఎంఈఓలకు, శనివారం నాటికి జిల్లా విద్యాశాఖాధికారికి అందజేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కెజిబివిల్లో కూడా ఈ సమావేశాలను నిర్వహించాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టును వివరించడంతోపాటు, పాఠశాల అభివృద్ధికి సలహాలు, సూచనలను తీసుకోవాలని చెప్పారు. సమావేశం ఉదయం 9 గంటలకు మొదలై, మధ్యాహ్నం 1 గంటకు చక్కని శుభదిన భోజనంతో ముగుస్తుందన్నారు. నిమిషాలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ను వివరించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతతో తయారు చేసిన ఆహ్వాన పత్రాల ద్వారా వారే తమ తల్లితండ్రులను ఈ సమావేశానికి ఆహ్వానించాలని చెప్పారు. ఒక పాఠశాలకు ఒక ప్రజాప్రతినిధిని మాత్రమే ఆహ్వానించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా స్ఫూర్తిదాయకంగా అతిథి ప్రసంగం ఉండేలా చూడాలన్నారు. అలాగే, అదే పాఠశాలలో చదివి ఉన్నత స్థానానికి ఎదిగిన పూర్వ విద్యార్థులను ఈ సమావేశాలకు పిలిచి, వారి విజయగాధలను వివరించి విద్యార్థులను చైతన్య పరచాలని సూచించారు. ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు ఒక్కో పాఠశాలకు అతిథులుగా హాజరు అవుతారని తెలిపారు. ఈ సమావేశాలను సమన్వయంతో, సజావుగా పూర్తి చేసేందుకు, ఎవరి విధులను వారు నిర్వహించేందుకు వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఆహ్వాన కమిటీ, బడ్జెట్ మరియు పర్చేజ్ కమిటీ, స్కూల్ బ్యూటిఫికేషన్ కమిటీ, ఎన్విరాన్మెంట్ సేఫ్టీ కమిటీ, సీటింగ్ ఎరేంజ్మెంట్స్ కమిటీ, కల్చరల్ కమిటీ, ఫుడ్ వాటర్ కమిటీ తదితర 12 రకాల కమిటీలను ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు, తల్లితండ్రులతో వేయాలని చెప్పారు. కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు, తల్లితండ్రులకు రంగోలి, టగ్ ఆఫ్ వార్ తదితర పోటీలను నిర్వహించాలన్నారు. కార్యక్రమం అనంతరం ఫోటోలను యాప్లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంటేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఈఓ యు.మాణిక్యం నాయుడు, బిసి సంక్షేమాధికారి పెంటోజీరావు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఇళ్ల నిర్మాణాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం,:**గుత్తేదార్లు, అధికారులు సమష్టి కృషి చేసి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని, రోజుకు 100 నుంచి 150 నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇసుక సరఫరా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. లేఅవుట్ల వారీగా సమీక్షించిన కలెక్టర్ అక్కడ చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో గుత్తేదార్లతో శతశాతం పని చేయించాలని, నిర్దేశిత లక్ష్యాలకు మేరకు స్టేజ్ కన్వెర్షన్ జరగాలని, నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకొని ముందుకెళ్లాలని, మరింత పురోగతి సాధించాలని పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా కొంతమంది ఏఈలు, ప్రత్యేక అధికారులు ఆయా లేవుట్ల స్థాయిలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పూర్తి స్థాయి పరిశీలన చేసి నివేదించాలని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ పీడీని ఆదేశించారు. పూర్తి స్థాయిలో సహకారం అందించని గుత్తేదార్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, అప్పటికీ సహకరించకపోతే నిబంధనల ప్రకారం చర్యలకు ఉపక్రమించాలని కలెక్టర్ అన్నారు. లక్ష్యాలు చేరుకోవటంలో అధికారులు, సిబ్బంది విఫలమైతే ప్రథమంగా ఏఈలకు మెమోలు జారీ చేస్తానని, మూడు తప్పులు చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.సమావేశంలో హౌసింగ్ పీడీ ఆళ్ల శ్రీనివాసు, ఈఈ, డీఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక రోజు ముందే పింఛన్ పంపిణీ

## ఉపాధి హామీ పనుల బిల్లులను వేగంగా అప్లోడ్ చేయండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం,**డిసెంబరు 1 ఆదివారం అయినందున ఒక రోజు ముందే అనగా నవంబర్ 30, శనివారంనాడు పింఛన్ పంపిణీ చేయాలన్నారు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్. ఈ మేరకు ఆయన ఎం.పి.డి.ఓ లను ఆదేశించారు. బుధవారం ఎం.పి.డి.ఓ లు, మండల ఇంజినీర్లు, ఏ.పి.ఓ లతో ఉపాధి హామీ పనుల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ కు అవసరమైన నగదును శుక్రవారం నాడే డ్రా చేసుకోవాలన్నారు. ఉదయం 6 గంటలకే పింఛన్ పంపిణీ ప్రారంభించాలని కూడా ఆయన సూచించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. పూర్తయిన పనులను, బిల్లులను వేగంగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఆయా మండలాల్లో జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, వేతనదారులకు పని కల్పన, పశుశాలల నిర్మాణం వంటి అంశాలపై సమీక్షించారు.జిల్లాలో మొత్తం 2,200 పనులు మంజూరు చేయగా, ఇప్పటివరకు 2,012 పనులు ప్రారంభ మయ్యాయన్నారు. 153 పనులు పూర్తయ్యాయని చెప్పారు. అలాగే, ఇప్పటివరకు జరిగిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. చెల్లింపులు చేస్తే వెండర్లకు పనుల పై శ్రద్ధ కలుగుతుందన్నారు. డివిజన్ ఆఫీసుల్లో ఇప్పటికే ఉన్న బిల్లలను ఈ రోజే అప్‌లోడ్ చేయాలని సూచించారు. నిత్యం పనులకు హాజరయ్యే వారి సంఖ్య పెరగాలని, దీనికోసం క్షేత్ర స్థాయి సిబ్బంది మరింత చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. మంజూరై పెండింగ్‌లో ఉన్న 434 పశు శాలల పనులను రెండు రోజుల్లో పూర్తిగా ప్రారంభించాలని చెప్పారు.ఈ సమావేశంలో డ్వామా పిడి ఎ.కల్యాణచక్రవర్తి, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, పిఆర్ ఎస్ఈ ఎం.శ్రీనివాస్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ ఉమ శంకర్, సి.పి.ఓ బాలాజీ పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ మీటింగును విజయవంతం కావాలి

## ఉత్తమ పాఠశాలకు అవార్డు ప్రధానం: జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం,:**డిసెంబర్ 7న ప్రభుత్వ పాఠశాలల్లో జరగనున్న మెగా పేరెంట్స్ మీటింగ్ ను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఎంపీడీఓలను కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెగా పేరెంట్స్ మీటింగ్ కు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు అందరు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు హాజరు కావాలని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థులతో ఆహ్వాన పత్రికలు తయారు చేయించాలని ఆయన సూచించారు. కార్యక్రమానికి స్థానిక ప్రజలు చేతుల పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జన రహిత సమాజం ఏర్పాటు చేయడం వంటి అంశాలను తెలియ జేయాలన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. మంచి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని, వాటి మీద ఎవ్వరి ఫోటో ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ప్లాస్టిక్ వాడరాదని ఆయన సూచించారు. మంచి సుహృద్భావ వాతావరణంలో జరగాలని, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, హాజరు శాతం, తదితర అంశాలను క్షుణ్ణంగా చర్చించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం నుండి వచ్చిన పూర్తి సమాచారంతో కూడిన ప్రోగ్రెస్ కార్డులు తల్లిదండ్రులకు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలతో ఆరోగ్య కార్డులు సైతం అందించాలని ఆయన అన్నారు. పాఠశాల ఆవరణలో మన బడి మన తోట, శాస్త్ర విజ్ఞాన ప్రయోగ శాలలు, మైదానం, తరగతి గదులు, వంట గదులు తదితర అంశాలను తల్లిదండ్రులకు చూపించాలని ఆయన సూచించారు. రంగోలి, టగ్ ఆఫ్ వార్, వాలీ బాల్, టెన్ని క్వైట్ తదితర ఆటలు తల్లిదండ్రులకు నిర్వహించాలని ఆయన అన్నారు. విద్యార్థులు కార్యక్రమ వ్యాఖ్యాతగా (యాంకర్) వ్యవహరించాలని ఆయన చెప్పారు. పాఠశాల ప్రగతి, విద్యా ప్రమాణాలు కోసమే చర్చ, ప్రసంగాలు ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో రక్త హీనతను కూడా చర్చించి పోషక ఆహారాల విలువలు వివరించి, స్థానికంగా లభ్యం అవుతున్న కూరగాయలు వివరాలు కూడా అందించాలని ఆయన వివరించారు. మొత్తం కార్యక్రమాన్ని డాక్యుమెంట్ తయారుచేయాలని, ఉత్తమ పాఠశాలకు అవార్డు ప్రధానం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, సహాయ సంచాలకులు సీతారాం, ఐపీఓ ఖలీముల్లా, డీపీఓ టి.కొండలరావు, డీఆర్డీఏ ఏపీడి వై. సత్యం నాయుడు, మునిసిపల్ కమిషనర్లు జి.శ్రీనివాసరాజు, సర్వేశ్వరరావు, కార్మిక శాఖ సహాయ కమిషనర్ రామకృష్ణ, వాణిజ్య పన్నుల శాఖ ఉప కమిషనర్ డి. మోహనరావు, ఏపీఈపిడీసిఎల్ ఎస్ఈ డి. పురుషోత్తం, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి ఎంఎస్ఎంఈల సర్వే ప్రారంభం కావాలి: జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం:**జిల్లాలో ఎంఎస్ఎంఈల (సూక్ష్మ,చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు) సర్వే ఈ నెల 29 నుంచి ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఎంపీడీఓలను ఆదేశించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని, దీని ద్వారా అన్ని రంగాల్లో ఎంఎస్ఎంఈలను గుర్తించి, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి సమగ్ర మార్గదర్శకాలను జారీచేసినట్లు చెప్పారు.ఎంఎస్ఎంఈల సర్వేపై బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓలు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మునిసిపల్, మండలాల పరిధిలో జరిగే ఎంఎస్ఎంఈల సర్వేలకు కమిషనర్లు, ఎంపీడీఓలు నోడల్ అధికారులని, జిల్లా స్థాయిలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ నోడల్ అధికారిగా ఉంటారని పేర్కొన్నారు. సర్వే కోసం ప్రభుత్వం ఒక మొబైల్ యాప్ ను రూపొందించిందని అన్నారు. యాప్ ద్వారా వివరాలు సేకరించేందుకు వార్డు / గ్రామ సచివాలయాల నుంచి ఆరుగురు సిబ్బందిని తీసుకోవాలని కమిషనర్లకు, ఎంపీడీఓలకు కలెక్టర్ సూచించారు. ఈ సర్వే ద్వారా జిల్లాలోని ఎంఎస్ఎంఈల వివరాలతో పాటు %బఎఝఎ% పోర్టల్ లో నమోదుకావాలని, అందులో భాగంగా యాప్ ద్వారా వివరాలు సేకరించే విధానంపై గురువారం శిక్షణ ఇచ్చి, శుక్రవారం నుంచి సర్వే ప్రారంభించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సచివాలయ సిబ్బంది ఒక్కొక్కరూ రోజుకి కనీసం ఆరు సర్వేలు పూర్తిచేయాలని, ఆ దిశగా ఆరుగురు సిబ్బంది వెరసి 36 సర్వేలు రోజులో పూర్తిచేయాలన్నారు. జిల్లాలో గతంలో చేపట్టిన ఉద్యం పోర్టల్ ద్వారా 14 వేలకు పైగా ఎంఎస్ఎంఈలను గుర్తించడం జరిగిందని, ఇంకా 10వేలకు పైగా చేయాల్సినవి ఉండవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో సర్వే చేసిన వాటికీ సర్వే చేయాలని వివరించారు. రోజు వారీ వివరాలు డాష్ బోర్డుపై కనిపిస్తాయని, తద్వారా మునిసిపల్, మండలాల పరిధిలో ఏ మేరకు సర్వే జరిగిందో పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పార్వతీపురం, సాలూరు, పాలకొండ మినహా మిగిలిన మండలాల్లో సర్వే త్వరగా పూర్తికావచ్చని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. నవంబర్ 29న ప్రారంభించి 2025 ఫిబ్రవరి 1నాటికి సర్వే పూర్తి కావాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కానీ, జిల్లాలో వచ్చే సంక్రాంతిలోగా సర్వేను పూర్తిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకొని జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, సహాయ సంచాలకులు సీతారాం, ఐపీఓ ఖలీముల్లా, డీపీఓ టి.కొండలరావు,డీఆర్డీఏ ఏపీడి వై. సత్యం నాయుడు, మునిసిపల్ కమిషనర్లు జి.శ్రీనివాసరాజు, సర్వేశ్వర రావు, కార్మిక శాఖ సహాయ కమిషనర్ రామకృష్ణ, వాణిజ్య పన్నుల శాఖ ఉప కమిషనర్ డి. మోహనరావు, ఏపీఈపి డీసిఎల్ ఎస్ఈ డి. పురుషోత్తం, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 3,91,380 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## లబ్ధిదారులకు అందజేసిన రాష్ట మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం,:**విజయనగరం జిల్లా జామి మండలం అట్టాడ గ్రామానికి చెందిన పసుపురెడ్డి గణేష్, జయ దంపతులకు అంగవైకల్యంతో నవజాత శిశువు జన్మించింది. ఆ బిడ్డ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా విశాఖపట్నంలోని కృష్ణ హాస్పిటల్ లో చేర్చి చికిత్స అందించారు. వారి కుటుంబ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సిఫార్సు తో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, ఆ బిడ్డ వైద్య ఖర్చుల కోసం రూ. 3,71,380 ఆర్థిక సాయం మంజూరు అయ్యింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. గంట్యాడ మండలం మదుపాడకు చెందిన ఆదిరెడ్డి దిలీప్ కిడ్నీలో రాళ్ల వ్యాధితో బాధ పడుతూ, విశాఖపట్నంలోని కృష్ణ హాస్పిటల్ లో చికిత్స పొందారు. తన ఆర్థిక పరిస్థితుల రీత్యా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సిఫార్సుతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20000 రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారు. అందుకు సంబంధించిన చెక్కులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధి దారుకు చెక్కును అందించడం జరిగింది.

# ఎస్పీని కలిసిన ఎస్సై లోవ రాజు




**శ్రీకాకుళం,:**సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో సోంపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు వి.లోవ రాజు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు నియంత్రణ, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల ఎస్ఐ కు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. ఎస్షై లోవ రాజు విజయనగరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సోంపేట పోలీస్ స్టేషన్ కు బదిలీ మీదుగా వచ్చారు.

# ఘనంగా కార్తీక వన భోజనాలు

## శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..





**తిరుపతి,**శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో బుధవారం కార్తీక వనభోజనాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనం లతో అభిషేకం, అనంతరం ఆస్థానం నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి ఏర్పాటు చేసిన వన భోజనంలో వివిధ రకాల రుచికరమైన వంటకాలను భక్తులకు వడ్డించారు. శ్రీవారి వనభోజనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో వరలక్ష్మీ, ఏఈవో గోపినాథ్, సూపరింటెంట్ ముని బాలకుమార్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ రెడ్డి, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# RS proceedings adjourned for day amid opposition protest



Rajya Sabha proceedings were adjourned for the day on Wednesday as opposition members insisted on a discussion on various issues, including bribery charges related to the Adani Group.The proceedings were briefly adjourned in the morning session due to opposition protest, and when the House re-assembled at 11.30 AM, there were identical scenes.This prompted Chairman Jagdeep Dhankhar to adjourn the proceedings for the day, saying the "House is not in order".The trobule started after Dhankhar rejected 18 notices under a rule of the House to suspend scheduled business and take up issues mentioned in the notices.The notices related to demand for 'constitution of a JPC to investigate the alleged misconduct, including corruption, bribery, financial irregularities of the Adani Group in connivance with other authorities', violence in Sambhal in Uttar Pradesh and rising incidents of crime in the national capital."Upper House needs to reflect and follow well-established traditions that ruling of the Chair requires reference and not cause differences. I have, in detail, given reasons why, in these situations, notices are not being accepted," Dhankhar said while rejecting the notices under Rule 267 of the House.On Monday also, the Rajya Sabha proceedings were adjourned for the day during the morning session itself as opposition insisted on raising the issues related to Adani Group.There was no sitting of the House on Tuesday.The Adani Group said on Wednesday that Gautam Adani, and his nephew Sagar have not been charged with any violation of the US Foreign Corrupt Practices Act (FCPA) in the indictment that authorities filed in the New York court in an alleged bribery case.

# 'Fraud on Constitution': SC rules against religious conversion for quota benefits



' Fraud on Constitution': SC rules against religious conversion for quota benefits In a significant verdict, the Supreme Court has said religious conversions undertaken solely to avail reservation benefits without genuine belief amounted to a "fraud on the Constitution".Justices Pankaj Mithal and R Mahadevan passed the verdict on November 26 in a case filed by one C Selvarani and upheld a Madras High Court decision of January 24 denying a scheduled caste certificate to a woman who converted to Christianity but later claimed to be a Hindu to secure employment benefits.Justice Mahadevan, who wrote the 21-page verdict for the bench, further underscored that one converted to a different religion, when they were genuinely inspired by its principles, tenets and spiritual thoughts. "However, if the purpose of conversion is largely to derive the benefits of reservation but not with any actual belief in the other religion, the same cannot be permitted, as the extension of benefits of reservation to people with such ulterior motives will only defeat the social ethos of the policy of reservation," he noted.The evidence presented before the bench was found to have clearly demonstrated that the appellant professed Christianity and actively practiced the faith by attending church regularly. "Despite the same, she claims to be a Hindu and seeks for a SC community certificate for the purpose of employment," it noted."Such a dual claim made by her," said the bench "was untenable and she cannot continue to identify herself as a Hindu after baptism".The top court, therefore, held the conferment of scheduled caste communal status to the woman, who was a Christian by faith, but claimed to be still embracing Hinduism only for the purpose of availing reservation in employment, "would go against the very object of reservation and would amount to fraud on the Constitution".The top court underlined a religious conversion solely to access reservation benefits, without genuine belief in the adopted religion, undermined the fundamental social objectives of the quota policy and her actions were contrary to the spirit of reservation policies aimed at uplifting the marginalised communities. Selvarani, born to a Hindu father and a Christian mother, was baptised as a Christian shortly after birth but later claimed to be a Hindu and sought an SC certificate to apply for an upper division clerk position in Puducherry in 2015.While her father belonged to the Valluvan caste, categorised under scheduled castes, he had converted to Christianity, as confirmed by documentary evidence.The verdict said the appellant continued to practice Christianity, as seen by the regular church attendance, making her claim of being a Hindu untenable.The bench noted individuals converting to Christianity lose their caste identity and must provide compelling evidence of reconversion and acceptance by their original caste to claim SC benefits.The judgement said there was no substantial evidence of the appellant's reconversion to Hinduism or acceptance by the Valluvan caste.Her claims lacked public declarations, ceremonies, or credible documentation to substantiate her assertions, it pointed out."One converts to a different religion when genuinely inspired by its principles. Conversion purely for reservation benefits, devoid of belief, is impermissible," the bench held.The apex court opined in any case, upon conversion to Christianity, one lost their caste and couldn't be identified by it."As the factum of reconversion is disputed, there must be more than a mere claim. The conversion had not happened by any ceremony or through 'Arya Samaj'. No public declaration was effected. There is nothing on record to show that she or her family has reconverted to Hinduism and on the contrary, there is a factual finding that the appellant still professes Christianity," it noted.The bench said there was evidence against the appellant, and therefore, her contention raised that the caste would be under eclipse upon conversion and resum

# Manipur: Army says intense search on for missing man, drones, tracker dogs deployed

Manipur: Army says intense search on for missing man, drones, tracker dogs deployed A massive search operation was underway by the Army for the man who went missing from the fringe areas of the Imphal Valley two days ago, a defence spokesperson said.Laishram Kamalbabu Singh, a native of Assam's Cachar district who lived in Khukrul in Imphal West, left home on Monday afternoon to report for work at the Leimakhong Military Station in Kangpokpi. He has been missing since then, officials said.He was a works supervisor for a contractor working with the Military Engineering Services (MES) in Leimakhong Military Station, the defence spokesperson said.After his family reported that Singh did not return home on the evening of November 25, the Army sprung into action, immediately activating all its resources, he said."CCTV feeds are being carefully scanned, his co-workers are being spoken to and intense search operation, including the tracker dogs, has been launched. Despite a thorough search of the areas, neither the individual nor his two-wheeler has been located," the




Kohima-based spokesperson said."The combing operation has been further intensified, spreading across the military station and adjoining villages. Drones and other aerial platforms have also been integrated," he said.Army authorities have also interacted with the region's CSOs (civil society organisations) to trace the missing individual, he said, adding that the family has been assured of all efforts being undertaken for an early and safe return of Singh.The state police have also started an investigation, the spokesperson said.The incident led to tensions in the fringe areas of the Imphal Valley on Tuesday with hundreds of people from the Meitei community beginning a march to the military station to know Singh's whereabouts. However, they were stopped midway near Kanto Sabal to prevent an escalation of the situation.After being stopped, the mob blocked the road with rocks."Army has requested the Meitei CSOs to remove blockades for a free and swift movement of the armed forces and police," the defence official said.The protesters claimed it was likely that Singh was kidnapped by militants, and urged the state government to send additional forces for his rescue.The military camp of the Army's 57 Mountain Division is some 16 km from the state capital Imphal and is surrounded by the hills where the Kuki people live. Meiteis who lived near Leimakhong fled after the ethnic violence began in May last year, claiming over 250 lives so far.

# Ceasefire between Israel and Hezbollah in Lebanon begins

Middle East latest: Ceasefire between Israel and Hezbollah in Lebanon beginsA ceasefire between Israel and Lebanon's Hezbollah militants began early Wednesday morning, after Beirut residents endured the most intense day of Israeli strikes since the war began.Many wondered if the agreement to stop fighting would hold. Israel has said it will attack if Hezbollah breaks the ceasefire agreement, which was announced Tuesday.At least 42 people were killed by Israeli strikes across Lebanon on Tuesday, according to local authorities.Hezbollah also fired rockets into Israel on Tuesday, triggering air raid sirens in the country's north.The Israel-Hezbollah ceasefire marks the first major step toward ending the regionwide unrest triggered by Hamas' attack on Israel on October 7, 2023. But it does not address the devastating war in Gaza.Hezbollah began attacking Israel a day after Hamas' attack. The fighting in Lebanon escalated into all-out war in September with massive Israeli airstrikes across the country and an Israeli ground invasion of the south.In Gaza, more than 44,000 people have been killed and more than 1,04,000 wounded in the nearly 14-month war between Israel and Hamas, according to Gaza's Health Ministry.BEIRUT — As the ceasefire went into effect early Wednesday, much of Lebanon was quiet for the first time since late September, following weeks of intense overnight strikes in southern and eastern Lebanon.Some celebratory gunshots could be heard in parts of Beirut's southern suburbs, battered over the past two months.Israel's Arabic military spokesperson Avichay Adraee has warned displaced Lebanese not to return to their villages in southern Lebanon, but some videos circulating on social media show displaced Lebanese defying these calls and returning to villages in the south near the coastal city of Tyre.Israeli troops are still present in parts of southern Lebanon after Israel launched a ground invasion in October.Lebanese have also been displaced from other parts of the country, notably the southern Beirut suburbs and the eastern Bekaa province. It's unclear how long it will take cash-strapped Lebanon to rebuild these bombarded neighbourhoods.The war has displaced some 1.2 million people, according to the Lebanese government.Israeli military says its evacuation orders in south Lebanon are in still in effectJERUSALEM — As the ceasefire took effect early Wednesday, Israel's military warned people with homes in areas of south Lebanon that it ordered evacuated to stay away for now.Israeli military spokesman Col Avichay Adraee issued the warning on the social platform X.“You are prohibited from heading towards the villages that the IDF has ordered to be evacuated or towards IDF forces in the area,” Adraee wrote, using an acronym for the Israeli military. “For your safety and the safety of your family members, refrain from moving to the area.”There were no immediate signs of renewed fighting as the ceasefire took hold early Wednesday morning.Ceasefire between Israel and Hezbollah in Lebanon beginsThe ceasefire between Israel and Lebanon's Hezbollah militants has begun as a region on edge wonders whether it will hold.The ceasefire announced Tuesday is a major step toward ending nearly 14 months of fighting sparked by the ongoing war in Gaza between Israel and Hamas.Israel has said it will attack if Hezbollah breaks the ceasefire agreement.The ceasefire calls for an initial two-month halt to fighting and requires Hezbollah to end its armed presence in southern Lebanon, while Israeli troops are to return to their side of the border.An international panel led by the United States will monitor compliance.The ceasefire began at 4 am Wednesday, a day after Israel carried out its most intense wave of airstrikes in Beirut since the start of the conflict that in recent weeks turned into all-out war.French president calls planned ceasefire a new page' for LebanonPARIS — French President Emmanuel Macron on Tuesday said a ceasefire between Israel and Hezbollah marked a “new page” for Lebanon and called on its leaders to elect a president “without delay.”In a video message on X, Macron said restoring Lebanon's sovereignty depends on ending the presidential vacuum.“It is the responsibility of Lebanese authorities and all those in senior political roles,” he said.Residents of Lebanon's capital flee Israeli strikesBEIRUT — Ahmad Khateeb, a musician and artist who performs in a renowned theater in Beirut's Hamra neighbourhood, fled to the city's seaside promenade with seven members of his family after the Israeli army issued evacuation warnings for four targets in central Beirut, including one close to his area.“This is the first time this area in Ras Beirut, Hamra, has received such a threat. This neighbourhood has historically been a refuge for everyone,” Khateeb told The Associated Press.Outside the American University of Beirut Medical Centre in Hamra, dozens of people sought refuge, hoping the hospital would not be targeted. Among them was Rima Abdkhaluk, who sat on a sidewalk with a backpack at her side.“I was at home having lunch when I received a call from (relatives) in Syria telling me they were about to hit Hamra,” she said.She quickly packed her belongings and left with her mother. She convinced the hospital's staff to allow her mother inside while she waited outside on a piece of cardboard.Israeli jets struck Beirut's Mar Elias neighbourhood as Abdkhaluk was speaking to The Associated Press. She held her hands tightly together and prayed. “I just need to see where they hit,” she started saying frantically.Asked about the expected ceasefire, Abdkhaluk was skeptical. “I don't believe it. Israel can't be trusted.”Israeli strikes in Lebanon kill at least 42 people in the final day before a ceasefire with HezbollahBEIRUT — The Health Ministry in Lebanon says 18 more people have been killed by Israeli airstrikes across the country, bringing the total death toll on Tuesday to at least 42 people.Eleven people were killed by Israeli bombing in eastern Lebanon, four were killed by strikes on border crossings between northern Lebanon and Syria, and three people were killed in southern Lebanon, the Health Ministry said early Wednesday.In the hours before a ceasefire with Hezbollah was to take effect, Israel launched its most intense wave of strikes on the capital Beirut and its southern suburbs since the start of the conflict.Strikes have targeted what Israel said were Hezbollah-related targets in several other parts of the country as well.Israel's military issued a record number of evacuation warnings in Beirut, sending people fleeing from their homes.Hezbollah also fired rockets into Israel on Tuesday, triggering air raid sirens across the country's north.UN chief welcomes ceasefire in LebanonUNITED NATIONS – The United Nations chief welcomes the announcement of a ceasefire in Lebanon between Israel and Hezbollah, and hopes it can end the violence and suffering of people in both countries, the UN spokesman says.Secretary-General Antonio Guterres urged Israel and Hezbollah to swiftly implement all commitments under the agreement, and take immediate steps toward fully implementing the 2006 UN Security Council resolution that ended the last Israel-Hezbollah war, spokesman Stephane Dujarric said late Tuesday.Resolution 1701 called for the deployment of Lebanese forces throughout the south, which borders Israel and is now mainly controlled by Hezbollah, and it calls for all armed groups including Hezbollah to be disarmed. Neither has happened in the past 17 years.Trump team was kept in the loop as negotiations unfolded, Biden administration official saysWASHINGTON — President-elect Donald Trump's senior national security team was briefed by the Biden administration as negotiations unfolded, according to the senior US official.The official, who spoke to reporters on the condition of anonymity in a White House-organised call, added that the incoming Trump administration officials were not directly involved in the talks, but that it was important that the incoming administration knew “what we were negotiating and what the commitments were.”The official said “all fire will stop from all parties” at 4 am local time. The next step would be what the official described as a “phased withdrawal” by the Israeli military. As the Israelis pull back, Lebanese national forces will occupy the territories.The process is slated to finish within 60 days. Lebanese forces is supposed to patrol the area and remove Hezbollah weaponry and infrastructure there.Palestinian president urges action to halt the war in GazaUNITED NATIONS — Palestinian President Mahmoud Abbas is calling for urgent international intervention to stop what he described as “an ongoing genocidal war” in Gaza.Abbas heads the Palestinian Authority which has limited self-rule in the Israeli-occupied West Bank, but not Gaza, which has been controlled by Hamas. The US and others want a reinvigorated Palestinian Authority to run Gaza when the war ends.In a speech on the International Day of Solidarity with the Palestinian People, Abbas accused Israel of repeating what happened to the Palestinians in 1948 and 1967 – displacing them and seizing their land and resources.Abbas demanded to know how long the world will remain silent and refuse to compel Israel to abide by international law. The speech to UN member nations was read by Palestinian UN ambassador


# Gautam Adani faces no bribery charges: Adani Group

Embattled billionaire Gautam Adani and his aides have not been charged under the US Foreign Corrupt Practices Act, an Adani Group entity said on Wednesday, adding that they faced three other charges, including securities and wire fraud that are punishable with monetary fines.The US Department of Justice's (US DOJ) indictment filed in a New York Court last week does not mention Gautam Adani, founder chairman of the ports-to-energy conglomerate, his nephew Sagar, or Vneet Jaain in any count related to conspiracy to violate the FCPA, Adani Green Energy Ltd (AGEL), said in a stock exchange filing.AGEL is at the heart of the allegation of USD 265-million bribes being paid to Indian officials to secure solar power sale contracts that could benefit bring in USD 2 billion of profits over 20-year period to the firm.The three -- executives at AGEL -- have only been charged with securities fraud conspiracy, wire fraud conspiracy, and securities fraud, the company said. In general, the penalties for such charges are less severe than bribery.Gautam and Sagar also face a civil complaint over violation of sections of the Securities Act, and aiding and abetting Adani Green to violate the Act, the company said.Adani Group had last week denied all allegations as baseless, and said it would seek legal recourse to defend itself.The FCPA makes it a crime for a company or person with US links -- such as a public listing, American investors or a joint venture -- to pay or offer something of value to another government's officials for favourable treatment. While none of the Adani group firms trade in the US, some of them like AGEL do have American investors invested in equity or debt."Gautam Adani, Sagar Adani and



Vneet Jaain have not been charged with any violation of the FCPA in the counts set forth in the indictment of the US DOJ or civil complaint of the US SEC."These directors have been charged on three counts in the criminal indictment namely alleged securities fraud conspiracy, alleged wire fraud conspiracy, and alleged securities fraud," it said.The US DOJ and the United States Securities and Exchange Commission (US SEC) have issued a criminal indictment and brought a civil complaint in the US District Court for the Eastern District of New York, against Gautam Adani, Sagar Adani and Vneet Jaain."The indictment does not specify any quantum of any fine/penalty," the company said.Former attorney general and senior counsel Mukul Rohatgi backed Adani Group's claims saying in his assessment there are five charges or counts and Adani and his aides have not been charged under Count 1 or 5 which deal with allegations of 'conspiracy to violate the FCPA' and 'conspiracy to obstruct justice' respectively. Adani and his aides have been charged under other Counts which relate to securities and bonds.He said the indictment -- equivalent to a chargesheet filed in an Indian court -- does not name a single person who was paid a bribe.Senior Supreme Court advocate Mahesh Jethmalani, too, said there is no offence in the indictment against the Adanis or AGEL.Both lawyers are part of Adani's defence team.AGEL in the filing said the civil complaint alleges that the executives violated certain sections of the Securities Act of 1933 and the Securities Act of 1934, and to have aided and abetted AGEL's violation of the Securities Act of 1933 and the Securities Act of 1934."Although the complaint prays for an order directing the defendants to pay civil monetary penalties, it does not quantify the amount of penalty," it added.DOJ has alleged that between 2020 and 2024, senior executives of Adani Green, Azure Power and CDPQ (Caisse de dépôt et placement du Québec, a Canadian institutional investor and Azure's largest shareholder) participated in a scheme to bribe Indian government officials to ensure the execution of lucrative solar energy supply contracts with Indian government entities.During the same period, senior executives of Adani Green conspired to misrepresent the company's anti-bribery practices (to US-based investors and international financial institutions) and concealed from those investors and institutions their bribery of Indian government officials to obtain billions of dollars in financing for green energy projects, including the corrupt solar energy supply contracts.In addition, senior executives of Azure Power and CDPQ conspired to obstruct the US government's investigations into the bribery scheme.Those charged in Count 1 are Ranjit Gupta, Cyril Cabanes, Saurabh Agarwal, Deepak Malhotra and Rupesh Agarwal. Those charged in Count 5 are Cyril Cabanes, Saurabh Agarwal, Deepak Malhotra and Rupesh Agarwal.Adani Group companies have lost about USD 54 billion in market capitalisation since the US indictment. Also, international credit rating agencies, including Moody's and Fitch, have downgraded their outlook on several Adani firms. These downgrades are based on anticipated increased capital costs and weakened access to funding due to the legal challenges.Another fallout was AGEL cancelling a USD 600 million debt raising through green bonds despite it being subscribed over three times.The DOJ indictment appeared exactly on the day, AGEL launched its bonds.French oil major TotalEnergies, which holds investments in AGEL and Adani Total Gas, has halted new investments in Adani firms.US International Development Finance Corporation has announced that it is reviewing its USD 550-million port development loan to the Adani-led consortium developing CWIT, a container terminal in Colombo Port. The agency said it is assessing the implications of the indictments on the project's integrity and compliance.Investment firm GQG Partners, which invested in Adani Group firms as they were hammered following damning allegations of fraud levelled by Hindenburg Research, has seen a drop in value of its holding in the conglome rate.US investment bank Jefferies, a significant supporter of the Adani Group, is reconsidering its relationship following the charges. This reassessment reflects concerns over reputational risks and compliance issues.







# సిక్సర్ల వీరుణ్ణి బుట్టలో వేసుకున్న ప్రీతి జింత



ఢిల్లీకి చెందిన ప్రియాంష్ ఆర్య, ఇటీవల ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో ఒక ఓవర్లో ఆరు సిక్సర్లు కొట్టి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ ప్రతిభతో పంజాబ్ కింగ్స్ అతన్ని ఐపీఎల్ 2025 వేలంలో రూ. 3.80 కోట్లకు కొనుగోలు చేసింది. ప్రియాంష్ చిన్ననాటి కోచ్ సంజయ్ భరద్వాజ్, అతని బలాల్ని గుర్తించి, వాటిని ప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషించారు. భరద్వాజ్ మాట్లాడుతూ, ఆర్య తాను చెప్పినట్టు కాకుండా, తన స్టైల్‌లో ఆడేందుకు ఇచ్చిన స్వేచ్ఛ అతనికి విజయం అందించిందని గుర్తు చేసుకున్నారు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఉత్తరప్రదేశ్‌పై 43 బంతుల్లో 102 పరుగులతో ఆడిన ప్రియాంష్, ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లోనూ అద్భుత ప్రదర్శన చేశాడు. సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ తరపున ఆడుతూ, 10 ఇన్నింగ్స్‌లలో 198.69 స్ట్రైక్ రేట్‌తో 608 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతోనే అతనికి ఐపీఎల్ మెగా వేలంలో చోటు లభించింది. వేలం అనంతరం సంజయ్ భరద్వాజ్, "నీ ప్రదర్శనలతో ఫ్రాంచైజీకి రూ. 30 కోట్ల విలువ చేకూర్చాలి" అని ప్రియాంష్‌ను ప్రోత్సహించారు.ప్రియాంష్ తండ్రి పవన్ ఆర్య మాట్లాడుతూ, సంజయ్ భరద్వాజ్ ప్రియాంష్‌కి ఇచ్చిన ప్రోత్సాహం, అతనిని ఉదయం పికప్ చేసి సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకెళ్లడంపై ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇది ఎనిమిదేళ్లపాటు కొనసాగిందని తెలిపారు. చదువు విషయంలోనూ తల్లిదండ్రులైన పవన్, రాధా బాల ఆర్య అతనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న ప్రియాంష్, విద్యలోనూ ప్రతిభ చూపించాడు.ఐపీఎల్ కాంట్రాక్ట్ లభించకపోవడం వల్ల గతంలో నిరాశ చెందిన ప్రియాంష్, తన ఆటను మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టాడు. అతని కోచ్ భరద్వాజ్ ఇచ్చిన సలహాలు అతనికి మార్గదర్శకంగా నిలిచాయి. ప్రియాంష్, "ఈ ఏడాది ఐపీఎల్ కాంట్రాక్ట్ వస్తే, మీరు రిటైర్ అవ్వాలని" తన తల్లిదండ్రులతో చెప్పిన మాటలను తండ్రి నవ్వుతూ గుర్తుచేసుకున్నారు.గౌతమ్ గంభీర్‌ను తన ఆదర్శంగా భావించిన ప్రియాంష్, రంజీ ట్రోఫీ క్యాంప్‌లో అతనితో కలిసే అవకాశం పొందాడు. ఈరోజు ప్రియాంష్ విజయాల్లో, అతని కోచ్, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతగానో కారణమయ్యాయి. పంజాబ్ కింగ్స్ తరపున ప్రియాంష్ తన సిక్సర్లతో ఎలా మెరవబోతాడో చూడటానికి క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అదేనా నేను చేసిన తప్పు?: పృథ్వీ షా వ్యాఖ్యలు వైరల్



ఐపీఎల్ 2025 వేలంలో ముంబై బ్యాటర్ పృథ్వీ షా అమ్ముడు పోకపోవడం క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశమైంది. రూ. 75 లక్షల బేస్ ప్రైస్ ఉన్న పృథ్వీని ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేయగా, అతనిపై పది ఫ్రాంచైజీల నుంచి కూడా ఎలాంటి బిడ్స్ రాలేదు. ఈ పరిస్థితి క్రికెట్ అభిమానుల మధ్య సందిగ్ధతను పెంచగా, అతని పాత వీడియో ఒకటి వైరల్ కావడం వల్ల మరింత దృష్టి ఆకర్షించింది.వీడియోలో పృథ్వీ షా తన కెరీర్‌లో ఎదుర్కొన్న ట్రోలింగ్ గురించి మాట్లాడాడు. "ఒక వ్యక్తి నన్ను అనుసరించకపోతే, నన్ను ఎలా ట్రోల్ చేస్తారు? అంటే అతనికి నాపై కళ్ళు ఉన్నాయి. ట్రోలింగ్ మంచిదే, కానీ అది చెడు కాదు అని నేను భావిస్తున్నాను," అని షా పేర్కొన్నాడు. "ట్రోలింగ్ వల్ల నాకు బాధ కలుగుతుంది, కానీ అప్పుడప్పుడు నేను అనుకుంటాను %-% నేను తప్పు చేసానా? పుట్టినరోజు జరుపుకుంటే తప్పేంటని?" అంటూ తన అనుభవాలను పంచుకున్నాడు.ఈ పరిణామం పృథ్వీ షా కోసం పునరాలోచన అవసరాన్ని తెలుపుతుంది. భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ కూడా షాపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశాడు. "ఢిల్లీ అతనికి చాలాసార్లు మద్దతు ఇచ్చింది. అతను పవర్‌ప్లే ప్లేయర్, అతనిలోని సామర్థ్యం చాలా ఉన్నది. కానీ ఇప్పుడు, జట్లు మారాయి.. అతను రూ. 75 లక్షలకు కూడా బిడ్ కాకపోవడం బాధాకరం. బహుశా, అతను తన బేసిక్స్‌కి తిరిగి వెళ్లి ఉండవచ్చు," అని కైఫ్ అభిప్రాయపడ్డాడు.ఈ సందర్భం పృథ్వీ షాకు తన ఆటతీరు, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టడానికి అవకాశం కలిగించవచ్చు. జాతీయ స్థాయిలో తన స్థానాన్ని మళ్లీ పొందేందుకు, ఇలాంటి సవాళ్లను దాటించుకోవడం అవసరం.

# ప్రభాస్ హీరోయిన్ ఇమాన్వి పారితోషికం అంత తక్కువా?




ప్రభాస్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల పారితోషికం అందుకుంటున్నారు. పారితోషికంతో పాటు లాభాల్లో వాటాను సైతం నిర్మాతల నుంచి అందుకుంటున్న ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు చాలానే ఉన్నాయి. ప్రతి సినిమాలోనే స్టార్ హీరోయిన్స్, క్రేజీ హీరోయిన్స్ నటిస్తున్నారు. కానీ హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఫౌజీ సినిమాలో మాత్రం కొత్త అమ్మాయి, సోషల్ మీడియా ద్వారా గుర్తింపు దక్కించుకున్న ఇమాన్వి నటిస్తోంది. ప్రభాస్‌కి సరి జోడీ అంటూ షూటింగ్ ప్రారంభం రోజే ప్రేక్షకులతో అనిపించుకుంది.ఫౌజీ అనే టైటిల్ ఈ సినిమాకు పరిశీలిస్తున్నారు. త్వరలోనే టైటిల్ విషయంలో క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాలో నటిస్తున్నందుకు గాను ప్రభాస్ రూ.100 కోట్లకు పైగా పారితోషికంగా అందుకుంటున్నాడు. ఇదే సినిమాలో ప్రభాస్‌కి జోడీగా నటిస్తున్న ఇమాన్వి కనీసం కోటి రూపాల పారితోషికం కూడా అందుకోవడం లేదని తెలుస్తోంది. సినీ వర్గాల ద్వారా అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సినిమా కోసం ఇమాన్వికి రూ.20 లక్షల పారితోషికంను ఆఫర్ చేయడం జరిగింది. ఆమె ఇప్పటి వరకు పెద్దగా సినిమాలు ఏమీ చేయక పోవడంతో ఆ పారితోషికం ఆమెకు పెద్ద మొత్తమే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.ప్రభాస్ వంటి స్టార్ హీరో సినిమాలో హీరోయిన్‌కి పారితోషికం కోట్లలో ఉంటుంది. కానీ దర్శకుడు హను రాఘవపూడి కొత్త అమ్మాయిని, అది కూడా సోషల్ మీడియాలో రీల్స్ ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న అమ్మాయిని హీరోయిన్‌గా ఎంపిక చేయడం వల్ల పారితోషికం చాలా తక్కువగా ఉంది. పారితోషికం విషయంలోనే కాకుండా ఇమాన్వి డేట్ల విషయలోనూ దర్శకుడు హను రాఘవపూడికి అనుకూలంగా ఉందట. ప్రభాస్ వరుసగా సినిమాలు చేస్తున్నాడు. ఆయన ఎప్పుడు డేట్లు ఇచ్చేది చెప్పలేని పరిస్థితి. అందుకే ఆయన డేట్లు ఎప్పుడు ఇస్తే అప్పుడు అందుబాటులో ఉండే విధంగా ఇమాన్వితో ఏడాది పాటు ఒప్పందం చేసుకున్నారట.హను రాఘవపూడి హీరోయిన్స్ ఎంపిక విషయంలో ఎప్పుడూ ప్రశంసలు దక్కుతూ ఉంటాయి. 'అందాల రాక్షసి' సినిమాతో లావణ్య త్రిపాఠిని ఇండస్ట్రీకి పరిచయం చేసిన హను రాఘవపూడి సీతారామం సినిమాతో మృణాల్ ఠాకూర్‌ను ఇండస్ట్రీకి తీసుకు వచ్చిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఇమాన్విని టాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాడు. మొదటి సినిమాకు రూ.20 లక్షలు తీసుకుంటున్న ఇమాన్వి తన రెండో సినిమాకు కోటి రూపాయలు, అంతకు మించి తీసుకున్నా ఆశ్చర్యం లేదు. హను రాఘవపూడి హీరోయిన్స్ ను చాలా అందంగా చూపించడం ద్వారా ప్రేక్షకులు వారికి ఫ్యాన్స్‌గా మారిపోతారు. అందుకే ఇమాన్వి ఫ్యూచర్ స్టార్ హీరోయిన్ అనడంలో సందేహం లేదు. ఇప్పుడు ఆమె పారితోషికం తక్కువ అనిపించినా ఆమె ఫ్యూచర్‌లో అత్యధిక పారితోషికం అందుకోబోతున్న హీరోయిన్‌గా నిలవడం ఖాయం అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు.

# బన్నీ కామెంట్‌తో పుష్ప-3పై సందేహాలు



పుష్ప సినిమా మొదలైనపుడు దాన్ని రెండు భాగాలుగా తీసే ఉద్దేశం దర్శకుడు సుకుమార్‌కు లేదు. కానీ తర్వాత బాహుబలి తరహాలోనే ఆలోచన మారింది. రెండు భాగాలకు కథను విస్తరించారు. ఫస్ట్ పార్ట్ డివైడ్ టాక్‌ను తట్టుకుని హిట్టవడంతో రెండో భాగం ఇంకా భారీగా తీసే అవకాశం వచ్చింది. సినిమాకు హైప్ కూడా మామూలుగా లేదు. ఈ సినిమా సెట్స్ మీద ఉండగానే పుష్ప-3 గురించి ఊహాగానాలు వచ్చాయి. సినిమాలో పార్ట్-3 కోసం లీడ్ సీన్ కూడా ఉండబోతోంది. నిర్మాతలు కూడా పుష్ప-3 విషయంలో ఆశాభావంతో ఉన్నారు. కానీ హీరో బన్నీ మాత్రం ఆ విషయంలో అంత సుముఖంగా లేడనే వార్తలు వస్తున్నాయి. చెన్నైలో జరిగిన ప్రిరిలీజ్ ఈవెంట్లో మైత్రీ మూవీ మేకర్స్ సీఈవో చెర్రీ పార్ట్-3 గురించి ప్రస్తావిస్తే బన్నీ ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్ చూస్తే ఇంకా పార్ట్ 3 కూడానా అన్నట్లుగా అనిపించింది.ఇక బన్నీ లేటెస్ట్‌గా పెట్టిన సోషల్ మీడియా పోస్టును చూస్తే అతడికి మూడో భాగం చేసే ఆలోచనేమీ లేదని అనిపిస్తోంది. పుష్ప-2 షూట్ పూర్తయిన నేపథ్యంలో బన్నీ లొకేషన్ నుంచి ఒక ఫొటో పెట్టి ఐదేళ్ల పుష్ప ప్రయాణం పూర్తయిందని కామెంట్ పెట్టాడు. ఇలా జర్నీ పూర్తయింది అనేసరికి బన్నీకి పార్ట్-3 చేసే ఉద్దేశం లేదేమో అనే చర్చ సోషల్ మీడియాలో ఊపందుకుంది. వేరే సమీకరణాల్ని బట్టి చూసినా పుష్ప-3 సమీప భవిష్యత్తులో సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. ఒకే పాత్ర తాలూకు లుక్, మూడ్‌లో ఇన్నేళ్ల పాటు ఉండి.. దాని కోసం విపరీతంగా కష్టపడి.. గతంలో మరే చిత్రానికీ లేనన్ని కాల్ షీట్స్ ఈ సినిమాకే ఇచ్చి బన్నీ విసిగిపోయినట్లు తెలుస్తోంది. సుకుమార్‌తో ఎంత మంచి అనుబంధం ఉన్నప్పటికీ బన్నీ 'పుష్ప' విషయంలో తీవ్ర అసహనానికి గురైనట్లు గుసగుసలు వినిపించాయి.. అందుకే 'పుష్ప-2' తర్వాత ఒక ఎమోషనల్ బ్రేక్ అవసరమని బన్నీ భావిస్తున్నాడట. ఈ పాత్ర ఎంత నచ్చినప్పటికీ.. 'పుష్ప-2' సక్సెస్ మీద కూడా ఎంతో నమ్మకంగా ఉన్నప్పటికీ 'పుష్ప-3' చేసే విషయంలో బన్నీ అంత సుముఖంగా లేడని సమాచారం. పైగా త్రివిక్రమ్ సినిమా విషయంలోనూ బన్నీ చ్చాలా కష్టపడాల్సి ఉంది. ఆయనకు వేరే కమిట్మెంట్లు ఉన్నాయి. అవి వాయిదా పడుతూ వస్తున్నాయి. మరోవైపు సుకుమార్ కూడా వేర ప్రాజెక్టులతో బిజీ అవబోతున్నాడని.. కాబట్టి సమీప భవిష్యత్తులో ఇద్దరూ కలిసి 'పుష్ప-3' చేసే అవకాశాలు లేవని.. ఫ్యూచర్లో అన్నీ కలిసి వస్తే సినిమా సాధ్యపడొచ్చని అంటున్నారు.

# ప్రియుడితో కీర్తి ప్రేమకు 15 ఏళ్లు!



హీరోయిన్ కీర్తిసురేష్ పెళ్లి చేసుకుంటుందంటూ ఇటీవల ఓ వార్త వైరల్ అయిన సంగతి తెలిసిందే. కేరళకు చెందిన ఆంటోనీ తట్టిల్ ని వివాహం చేసుకుంటున్నట్లు ప్రచారం సాగింది. వచ్చే నెలలో గోవాలో ఈ వివాహం కుటుంబ సభ్యుల సమక్షంలో నిరాడంబరంగా జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారపై కీర్తి సురేష్ స్పందించింది. అధికారికంగా తన పెళ్లి వార్తను కన్ఫమ్ చేసింది.ఆంటోనీ తట్టిల్ ని వివాహం చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇద్దరు 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నామని తెలిపింది. అంటోనీ - కీర్తి అంటూ ఓ క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఇద్దరు జంటగా ఆకాశంలో చందమామని చూస్తూ ఆ వెలుగును ఆస్వాదిస్తోన్న ఫోటోలను నెట్టింట షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఇద్దరు 15 ఏళ్లగా ప్రేమించుకుంటున్నారు. అంటే ఎంత గొప్ప ప్రేమికులు అయింటారో చెప్పాల్సిన పనిలేదు.15 ఏళ్ల పాటు ప్రేమించుకుని ఇప్పుడు వివాహ బంధంతో ఒకటవుతున్నారు. అంటే ఒకర్ని ఒకరు ఎంతగా అర్దం చేసుకుని ఉంటారో చెప్పాల్సిన పనిలేదు. ఆంటోనీ తట్టిల్ కేరళలోని కొచ్చికి చెందిన వ్యక్తి. కేరళలోని ప్రముఖ రిసార్ట్ చెయిన్ కు ఓనర్ కావడం విశేషం. కీర్తితో అతడి లవ్ స్కూల్ డేస్ నుంచి మొదలైందని కొన్ని కథనాల ద్వారా తెలుస్తోంది.డిసెంబర్ 11, 12 తేదీల్లో గోవాలో ఈ వివాహం జరుగుతందని ఇప్పటికే కథనాలొస్తున్నాయి. ఈనేపథ్యంలో పెళ్లి పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కీర్తి పెళ్లి విషయంలో ఆమె తండ్రి, నటుడు, నిర్మాత సురేశ్ తోపాటు తల్లి మేనక కూడా ఎంతో సంతోషంగా ఉన్నట్లు తెలుస్తోంది. పెళ్లికి కేవలం కుటుంబ సభ్యులు, సన్నిహితులు మాత్రమే హాజరు కానున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM